శనివారం 18 మే 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**సీఎస్, డీజీపీపై ఈసీ చర్యలు తీసుకోవాలి**

డీఎస్పీ చైతన్యపై ఉపేక్ష ఎందుకు

- కనకమేడల

4

## జగన్‌రెడ్డి ప్రజాస్వామ్య వ్యతిరేకత, నేర చరిత్ర, ధనలాలస

# వీటి పరాకాష్టే 2024 ఎన్నికల హింస, రక్తపాతం

- ప్రతిపక్షాలు, ప్రశ్నించేవారి ఉనికిని సహించలేని జగన్‌రెడ్డి
- రాజారెడ్డి రాజ్యాంగమే ఆయనకు ఆదర్శం
- వ్యవస్థల విధ్వంసం అందులో భాగమే
- న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘంపై కూడా దాడి
- నేర ప్రియత్వం జగన్ రెడ్డి సహజ గుణం
- ప్రభుత్వాధికారం అక్రమార్జనకు సాధనమనుకునే తత్వం
- ప్రజాతీర్పును తారుమారు చేసేందుకే ఎన్నికల సమయంలో రక్తపాతం
- ధ్వజమెత్తిన తెదేపా నేత అచ్చెన్నాయుడు

2



# ఎన్నికల హింసపై 'సిట్'

- వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో 13 మందితో ఏర్పాటు
- రెండు రోజుల్లో సీఈసీకి నివేదిక
- ఇప్పటికే ప్రాథమిక నివేదిక ఇచ్చిన సీఈవో
- కీలక నేతల అరెస్ట్‌కు అవకాశం


వినీత్ బ్రిజ్‌లాల్

అమరావతి, చైతన్యరథం: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలు, ఎన్నికల అనంతరం రాష్ట్రంలో చోటుచేసుకున్న హింసపై దర్యాప్తు చేసి నివేదిక అందించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఐపిఎస్ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసింది. ఈ బృందంలో ఒక ఎస్పీ, అడిషనల్ ఎస్పీతోపాటు నలుగురు డిఎస్పీలు, ఏడుగురు ఇన్‌స్పెక్టర్లను నియమించారు. ఏసీబీ ఎస్పీ రమాదేవి, ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌమ్యలత, ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి, సిఐడి డీఎస్పీ పి. శ్రీనివాసులు, ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఏసీబీ డిఎస్పీ రవి మనోహర, ఇన్‌స్పెక్టర్లు భూషణం, కె.వెంకట్రావు, రామకృష్ణ, జీఐ శ్రీనివాస్, మోయిన్, ఎన్.ప్రభాకర్‌రావు, శివప్రసాద్‌లు సిట్‌లో సభ్యులుగా ఉన్నారు. రెండు రోజుల్లో ఈ బృందం హింసాత్మక సంఘటనలపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక అందించనుంది.

### హింసపై ఈసీకి సీఈవో ప్రాథమిక నివేదిక

ఎన్నికల అనంతరం జరిగిన హింసపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం ప్రాథమిక విచారణ పూర్తి చేసి ఈసీకి నివేదిక పంపింది. దాడులకు కారణమైన కొందరు కీలక నేతల అరెస్టులు జరిగే అవకాశముంది. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న, కొందరు అభ్యర్థులతో అంటకాగిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకునే అవకాశముంది. ఘటనలు చోటు చేసుకున్న నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, అభ్యర్థులను గృహనిర్బంధంలో ఉంచి పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతమున్న బలగాలకు అదనంగా 25 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద రెండంచెల నుంచి మూడంచెలకు భద్రత పెంచారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ ఏర్పాట్ల పర్యవేక్షణకు ఏపీ సీఈవో ఎంకే మీనా క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లనున్నారు.

## ఈ-ఆఫీస్..
# సీన్ రివర్స్!

- అప్‌గ్రెడేషన్ ప్రక్రియ ఇప్పుడొద్దన్న ఈసీ
- చంద్రబాబు లేఖపై స్పందించిన సీఈఓ
- వాయిదా వేసినట్లు ప్రకటించిన ఎన్ఐసీ
- కొద్దిరోజులు మూసేసి, రికార్డులు మాయం చేసేందుకు జగన్ సర్కార్ కుయుక్తులు
- అడ్డుకట్ట వేసిన ఈసీ

- వివరాలు 4 పేజీలో..

ఎన్నికల అనంతర హింసపై..
## ఈసీ ఆదేశాలు అమలు చేయాలి

- డీజీపీకి టీడీపీ నేత వర్ల రామయ్య లేఖ

- వివరాలు 4 పేజీలో..

అధికార మార్పు తథ్యం..
## ఇసుకాసురులకు శిక్ష ఖాయం

స్పష్టం చేసిన టీడీపీ నేత ఆనందబాబు

- ఎన్జీటీ, సుప్రీంకోర్టు తప్పుబట్టినా యథేచ్ఛగా ఇసుక దోపిడీ
- దోపిడీలో తాడేపల్లి ప్యాలెస్‌కు చేరిన రూ.40 వేల కోట్లు
- వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి కనుసన్నల్లోనే అక్రమ తవ్వకాలు
- సుప్రీం ఆదేశాలమేరకు కమిటీలు వేసి, దోపిడీదారులపై చర్యలు తీసుకోవాలి

- వివరాలు 5 పేజీలో..

## పరారీలో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులు

- ఆగని వైసీపీ మూకల దాడులు
- టీడీపీ కార్యకర్తలపై దాచేపల్లి పోలీసుల జులుం
- జమ్మలమడుగు అభ్యర్థులను ఊరు దాటించిన పోలీసులు



- వివరాలు 3 పేజీలో..

## వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా రాదు

- ఓటమి ఖాయమని జగన్‌రెడ్డి మాటల్లోనే తేలిపోయింది
- కప్పిపుచ్చేందుకు సజ్జల పాట్లు
- మంత్రుల్లో ఒక్కరూ గెలవరు
- అరాచకాలకు కొమ్ముకాసిన వాళ్లను వదిలేది లేదు
- స్పష్టం చేసిన మాజీమంత్రి దేవినేని

5

## జగన్‌రెడ్డి ప్రజాస్వామ్య వ్యతిరేకత, నేర చరిత్ర, ధనలాలస

# వీటి పరాకాష్టే 2024 ఎన్నికల హింస, రక్తపాతం

- ప్రతిపక్షాలు, ప్రశ్నించేవారి ఉనికిని సహించలేని జగన్‌రెడ్డి
- రాజారెడ్డి రాజ్యాంగమే ఆయనకు ఆదర్శం
- వ్యవస్థల విధ్వంసం అందులో భాగమే
- న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘంపై కూడా దాడి
- నేర ప్రియత్వం జగన్‌రెడ్డి సహజ గుణం
- ప్రభుత్వాధికారం అక్రమార్జనకు సాధనమనుకునే తత్వం
- ప్రజాతీర్పును తారుమారు చేసేందుకే ఎన్నికల సమయంలో రక్తపాతం
- ధ్వజమెత్తిన తెదేపా నేత అచ్చెన్నాయుడు



రాష్ట్రంలో ఎన్నికల్లో పోలింగ్ రోజు నుండి పల్నాడు, రాయలసీమ, మరికొన్ని ఇతర ప్రాంతాల్లో వైసీపీ మూకలు చేసిన హింసాత్మక దాడులు, జరిపిన రక్తపాతానికి సూత్రధారి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డే అని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా ధ్వజమెత్తారు. వీటన్నిటికీ పూర్తి బాధ్యత జగన్‌రెడ్డిదే అని ఆయన స్పష్టం చేశారు. ఈ దారుణాలకు కారణమైన జగన్ రెడ్డి వ్యక్తిత్వాన్ని, ఆయన గతాన్ని, వాటి పర్యవసానాలను 'చైతన్యరథం'తో ముఖాముఖిలో వివరించారు. ఈ విశ్లేషణ ఆయన మాటల్లోనే....

ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో మే 13 పోలింగ్ రోజు, ఆ తర్వాత పల్నాడు, రాయలసీమలోని కొన్ని జిల్లాల్లో చెలరేగిన హింస, తద్వారా జరిగిన రక్తపాతం రాష్ట్ర ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రేరేపించిన ఈ హింసాత్మక సంఘటనలన్నీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, వైసీపీ నేతల్లో నెలకొన్న ఎన్నికల ఓటమి భయాన్ని స్పష్టంగా వెల్లడించాయి. వైనాట్ 175 అంటూ డాంబికాలు పలుకుతూ వస్తున్న ముఖ్యమంత్రి పోలింగ్ నాడు, ఆ తర్వాత కూడా వైసీపీ మూకలను ఉసిగొల్పి పలు చోట్ల హింసను ప్రేరేపించడాన్ని రాష్ట్ర ప్రజలు నిరసించారు. ఈ సందర్భంగా... నేరాలు, ఘోరాలతో కూడిన జగన్ రెడ్డి గతాన్ని గుర్తుచేసుకొని, దానికి పరాకాష్టే ఈ ఎన్నికల్లో జరిగిన హింసాకాండ అని ప్రజలు, రాజకీయ పరిశీలకులు నిర్ధారించుకున్నారు.

### ప్రజాస్వామ్య వ్యతిరేకి జగన్‌రెడ్డి

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి తన తాత పేరున నడిచిన రాజారెడ్డి రాజ్యాంగాన్ని అనుసరించడం ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలు ప్రత్యక్షంగా చూశారు. తాము చెప్పిందే శాసనం, తాము చేసిందే న్యాయం అన్నట్లుగా వ్యవహరించడం పెత్తందారుల ప్రధాన లక్షణం. తమను ప్రశ్నించేవారిని పెత్తందారులు సహించలేరు. అటువంటి వారిని అడ్డుతొలగించుకోవడానికి దేనికీ వెనుకాడరు. ప్రత్యర్థులను అవసరమైతే అవలీలగా లేపేస్తారు. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే హక్కు ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించింది. అందుకనే ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే పడదు. రాజకీయ ప్రత్యర్థులు కాని, ప్రశ్నించే పౌరులు కాని ఉండకూడదు. ఈ వైఖరి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పూర్తి స్థాయిలో వెల్లడైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాల అభ్యర్థులపై బెదిరింపులు, దాడులకు పాల్పడి రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల నామినేషన్లు వేయకుండా అడ్డుకొని ఏకగ్రీవాల పేరిట ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అపహాస్యం చేశారు. తిరుపతి లోకసభ ఉప ఎన్నికల్లో అన్ని రకాల అక్రమాలకు పాల్పడ్డారు. పక్క రాష్ట్రం వారికి భారీఎత్తున దొంగ ఓటర్ కార్డులు సృష్టించి, పోలింగ్ రోజున అటువంటి కిరాయి మనుషులను బస్సుల్లో తీసుకొచ్చి దొంగ ఓట్లతో గెలుపొందారు. తిరుపతి ఉపఎన్నికలో వైసీపీ నేతల అక్రమాలను కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించి, దానికి కారణమైన ఉన్నతాధికారులపై వేటు వేసింది. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల రాజకీయ కార్యకలాపాలను అడ్డుకోవడానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సకల ప్రయత్నాలు చేశారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటనల సందర్భంగా అమరావతిలోని వెంకటపాలెం వద్ద రాళ్ల దాడి జరిపించారు. కుప్పంలో కూడా అదే పని చేశారు. రా..కదలి రా..!, బాదుడే బాదుడు, రాష్ట్రానికి ఇదేం ఖర్మ పేర్లతో జగన్ రెడ్డి విధ్వంసక, అవినీతి, అరాచక, ప్రజా వ్యతిరేక పాలనపై వరుస పర్యటనల నిమిత్తం ప్రజల్లో చంద్రబాబు చైతన్యం కలిగిస్తుంటే సహించలేని జగన్ రెడ్డి అక్రమ కేసులు బనాయించి 52 రోజులు పాటు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో నిర్బంధించారు. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం యాత్రను అడ్డుకోవడానికి జగన్ రెడ్డి ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేసి విఫలమైంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కూడా అదే విధంగా ఇబ్బందులకు గురి చేసి, ఆయన రాజకీయ కార్యక్రమాలను అడ్డుకోవడానికి జగన్ రెడ్డి చేయని ప్రయత్నం లేదు. ఈ విధంగా... బద్ధ ప్రజాస్వామ్య వ్యతిరేకి అని బలంగా ముద్ర వేయించుకున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎన్నికల ఫలితాలు తనకు వ్యతిరేకంగా రావడం సహించలేడు. అందుకనే మే 13 నుంచి వైసీపీ మూకలు హింసకు దిగజారడానికి కారణ మయ్యారు. ఎన్నికల హింసను తీవ్రంగా పరిగణించిన కేంద్ర ఎన్నికల సంఘం.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలను ఢిల్లీకి పిలిచి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసి, హింసను అరికట్టడంలో వైఫల్యానికి తీవ్ర చివాట్లు పెట్టి 16 మంది ఐఏఎస్, పోలీస్ అధికారులపై బదిలీ, సస్పెన్షన్‌ల వేటు వేసి... హింసాత్మక సంఘటన లపై పూర్తి స్థాయిలో రెండు రోజుల్లో విచారణ జరిపి, తప్పిదాలకు తగు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించింది. ఈ విధంగా... 2024 ఎన్నికల సందర్భంగా ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి చేతులపై ఎన్నికల రక్తపు మరక లను కేంద్ర ఎన్నికల సంఘం నిర్ధారించింది.

### వ్యవస్థల విధ్వంసం

ప్రజాస్వామ్య వ్యతిరేకి అయిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ప్రజాస్వామ్య పాలనకు మూల స్తంభాలైన అన్ని వ్యవస్థల పట్ల సహజమైన ఏవగింపు ఉంది. నిష్పాక్షికంగా కేవలం చట్టాలు, నియమ, నిబంధనల మేరకు మాత్రమే నడుచుకోవల్సిన పాలనా, పోలీసు యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన కనుసన్నలల్లో నడిచే విధంగా దిగజార్చాడు. అన్ని కీలక పదవుల్లో తన కులం వారిని పెట్టుకొని ఇష్టారీతిన ప్రజావ్యతిరేకంగా ప్రభుత్వాన్ని నడిపించారు. మనోడికి ఒక నీతి, ఎదుటి వాడికి మరో నీతి అన్న సూత్రంగా జగన్ రెడ్డి పాలన సాగింది. కోర్టుల్లో వేలాది కేసుల్లో ఓడిపోయి పలుమార్లు న్యాయమూర్తుల చేతుల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం చివాట్లు కూడా తిని పూర్తిగా పరువు కోల్పోయింది. దీంతో ఆగ్రహానికి గురైన జగన్ రెడ్డి బృందం కోర్టులు, న్యాయమూర్తులను టార్గెట్ చేసుకొని సోషల్ మీడియాలో న్యాయవ్యవస్థకు విరుద్ధంగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగపరంగా స్వయంప్రతిపత్తి కలిగిన కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా జగన్ రెడ్డి బృందం వదిలి పెట్టలేదు. తన కనుసన్నలల్లో నడుచుకునే అస్మదీయ అధికారగణంతో అడ్డగోలుగా ఎన్నికల అక్రమాలకు పాల్పడి తప్పకుండా తనకు వ్యతిరేకంగా వచ్చే ప్రజా తీర్పును అనుకూలంగా మార్చుకోవాలని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కుట్ర పన్నారు. కొంచెం ఆలస్యమైనా... జగన్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యలను ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించి వాటికి అడ్డుకట్ట వేయడానికి తగు చర్యలు చేపట్టింది. సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న చిలకలూరిపేట ప్రజాగళం సభలో... భద్రతా ఏర్పాట్లలో విఫలమైన పోలీసు యంత్రాంగం నిర్వాకంతో జగన్ రెడ్డి ప్రభుత్వ కుట్రలు స్పష్టంగా వెలుగులోకి వచ్చాయి. సమగ్ర విచారణ అనంతరం సంబంధిత పోలీసు ఉన్నతాధికారులపై కేంద్ర ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించి వేటు వేసింది. ఇది జగన్ రెడ్డి ప్రభుత్వానికి తగిలిన మొదటి షాక్. మార్చి 16న ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత కూడా కొనసాగుతున్న పోలీసు యంత్రాంగం పక్షపాత ధోరణిని తెదేపా అధినేత చంద్రబాబు, ఇతర ప్రతిపక్ష నాయకులు పలుమార్లు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎన్నికల సంఘం.. రాష్ట్ర డీజీపీని తొలగించింది. ఈ చర్యతో దిమ్మెరపోయిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇక తన కుట్రలకు, కుతంత్రాలకు తెర పడిందని గుర్తించి బెంబేలెత్తారు. ఈ వరుస పరిణామాలతో ఒక సందర్భంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి 'రాష్ట్రంలో ఎన్నికలు సరిగా జరుగుతాయన్న నమ్మకం లేదు' అని వ్యాఖ్యానించి తనలోని ఓటమి భయాన్ని వ్యక్తం చేసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపట్ల ఏ మాత్రం విశ్వాసం లేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి.. ప్రతిపక్షాల ఒత్తిడి మేరకు తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నికల సంఘం పని చేస్తోందని ఒక సంచలన ఆరోపణ చేశారు. అప్పటి నుంచి వైసీపీ మూకలు ఎన్నికల సంఘంపై దాడులు మొదలుపెట్టాయి. 2019లో ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే కేంద్ర ఎన్నికల సంఘం అప్పటి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, డీజీపీని, ఇంటెలిజెన్స్ ఏడీజీని మార్చింది. ఆ చర్యలను స్వాగతించి ఎన్నికల సంఘాన్ని పొగిడిన జగన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో అదే ఎన్నికల సంఘం చేపట్టిన చర్యలు మింగుడుపడడం లేదు. ఈ విధంగా అన్ని ప్రధాన ప్రజాస్వామ్య వ్యవస్థలపై దాడులు చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఈ ఎన్నికల్లో గెలుపు కోసం హింసను నమ్ముకొని తన నైజాన్ని మరోమారు స్పష్టం చేసుకున్నారు.

### జగన్‌రెడ్డి నేర చరిత్ర

జన్మతః ప్రజాస్వామ్య వ్యతిరేకైన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అధికారంలోకి రాకముందు, వచ్చాక తన నేర సామ్రాజ్య విస్తరణకోసమే పనిచేశారు. అవినీతి నేరాలతో విశాల వ్యక్తిగత ఆర్థిక ప్రపంచాన్ని నిర్మించుకున్న జగన్ రెడ్డికి అత్యంత ప్రీతిపాత్రమైనవి నేరాలు, ఘోరాలు. దోచుకోవడం, దాడులు చేయడం ద్వారా వ్యక్తిగత ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల పరిరక్షణ జగన్ రెడ్డి మూల సిద్ధాంతం. ఈ సూత్రాన్ని ఇంత బలంగా నమ్మిన మరో రాజకీయ వేత్త దేశంలో మరొకరు లేరు. పరిటాల రవి హత్య నుండి.. సొంత బాబాయి వివేకానంద రెడ్డి హత్య వరకు జగన్ రెడ్డి చేతులు రక్తపు మరకలతో తడిసి ఉన్నాయి. వివేకా హత్యను 2019లో ఎన్నికల ప్రయోజనాలకు వాడుకొని అధికారంలోకి వచ్చాక సొంత బాబాయి హంతకుల రక్షణ కోసం జగన్ రెడ్డి పడిన పాట్లు రాష్ట్ర ప్రజలంతా గమనించారు. వివేకా హత్య కేసుకు సంబంధించిన ముగ్గురు సాక్షులు అనుమానాస్పద స్థితిలో మరణించడం, అవినాష్ రెడ్డితో పాటు ఇతర దోషులను కాపాడడానికి జరిగిన ప్రయత్నాలను కలిపి పరిశీలిస్తే జగన్ రెడ్డిలోని నేరగుణం ప్రజలకు అర్థమవుతోంది. ఈ ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ 'నేరాంధ్రప్రదేశ్'గా మారింది. వైసీపీ మూకల ఆగడాలకు అడ్డు, అదుపులేకుండా పోయింది. వ్యక్తిగత, రాజకీయ కక్షలతో పెద్ద ఎత్తున హింసకు బరితెగించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళలపై నిరంతర దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగాయి. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కనీసం ఒక్క ఘటనపైనా స్పందించలేదు. అలా స్పందించి, తప్పు చేసిన వారిని హెచ్చరించి ఉంటే అవి అదుపులోకి వచ్చేవి. కానీ అది జగన్ రెడ్డి నైజానికి వ్యతిరేకం. ఈ వైఖరి జగన్ రెడ్డి నేర ప్రియత్వానికి సజీవ సాక్షీభూతం. జగన్ రెడ్డి ఈ నేర ప్రియత్వమే ఈ ఎన్నికల సందర్భంగా జరిగిన పలు దారుణ హింసాత్మక ఘటనలకు, రక్తపాతానికి ప్రేరణ.

### ముఖ్యమంత్రి ధనలాలస

తన వ్యక్తిగత ఆర్థిక సామ్రాజ్య విస్తరణకు జగన్ రెడ్డి అధికారం కోసం ఆరాటపడతారు. తండ్రి పేరు చెప్పుకొని సీబీఐ లెక్కల ప్రకారమే రూ.43 వేల కోట్లు అక్రమంగా సంపాదించారు. అధికా రంలోకి వచ్చాక భూ కబ్జాలు, ఇసుక మాఫియా, మద్యం మాఫియా, గనుల మాఫియాతో మరెన్నో రెట్లు సంపాదించారు. ఇది కొనసాగాలన్నా, పలు కేసుల నుంచి రక్షణ పొందాలన్నా మరోసారి అధికారం కావాలి. దీని కోసం ఎంతకైనా బరితెగిస్తారు. ఏ మార్గాన్నైనా ఎంచుకుంటారు. ఈ విధంగా జగన్ రెడ్డి వ్యక్తిత్వంలో బలంగా పాతుకుపోయిన ప్రజాస్వామ్య వ్యతిరేకత, వ్యవస్థల విధ్వంసం, నేర ప్రియత్వాల పరాకాష్టే ఈ ఎన్నికల సందర్భంగా జరిగిన హింస, రక్తపాతం.

చైతన్యరథం

# పరారీలో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులు

- ఆగని వైసీపీ మూకల దాడులు
- టీడీపీ కార్యకర్తలపై దాచేపల్లి పోలీసుల జులం
- జమ్మలమడుగు అభ్యర్థులను ఊరు దాటించిన పోలీసులు







అమరావతి, చైతన్యరథం: ఎన్నికల అనంతర హింసపై ఈసీ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో అరెస్ట్ చేస్తారనే భయంతో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు పరారయ్యారు. గృహనిర్బంధంలో ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డితో కలిసి అజ్ఞాతంలోకి వెళ్లారు. ఈనెల 14న మాచర్ల నియోజకవర్గంలో జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో పిన్నెల్లి సోదరులను పోలీసులు గృహనిర్బంధం చేశారు.

పల్నాడు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు. గురువారం రాత్రి నుంచి ఎమ్మెల్యే, అతని సోదరుడు అజ్ఞాతంలోకి వెళ్లారు. ఇంటి వద్ద పోలీసులు కాపలా ఉన్నప్పటికీ వారి కళ్లుగప్పి ఎలా వెళ్లారనేదానిపై అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. రక్షణగా ఉన్న గన్‌మెన్‌లను కూడా వదిలేసి వెళ్లిపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. ఎమ్మెల్యే అజ్ఞాతంలోకి వెళ్లిన సమాచారాన్ని ఆయన గన్‌మెన్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి తెలియజేయడంతో ఈ విష యం వెలుగు చూసింది. కారంపూడి ఘటన నేపథ్యం లో పోలీసులు అరెస్టు చేస్తారనే భయంతోనే... పిన్నెల్లి అజ్ఞాతంలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. ఎన్నికల రోజున మాచర్లలో రౌడీమూకలను ఎదగొసి హింసకు పాల్పడ్డా రు. మరుసటి రోజు కారంపూడిలో నేరుగా పిన్నెల్లి బ్రదర్స్ విధ్వంసం సృష్టించారు. కారంపూడిలో కర్రలు, రాడ్డులతో పిన్నెల్లి ముఠా స్వైర్యవిహారం చేశారు. తెలుగుదేశం కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. టీడీపీ నేత వాహనాన్ని తగలబెట్టారు. పలువురు టీడీపీ నేతలపై దాడులు చేశారు. కారంపూడి సీఐ నారాయణ స్వామిని కూడా గాయపరిచారు.

## కొనసాగుతున్న వైసీపీ మూకల దాడులు

ఎన్నికల అనంతర హింసపై ఈసీ కన్నెర్ర చేసి ఒక వైపు నుంచి చర్యలు తీసుకుంటున్నప్పటికీ వైసీపీ మూకలు హింసాత్మక దాడులను ఆపడం లేదు. అన్న మయ్య జిల్లా చిన్నమండెం మండలం మల్లూరులో టీడీపీ కార్యకర్త చిన్నప్పపై వైసీపీ మూకలు దాడి చేశా యి. చిన్నప్ప ఇంటికి వెళ్లి తాగునీటి పైపులైన్ కట్ చేశారు. పైపులైను తొలగింపుపై ప్రశ్నించిన చిన్నప్పపై శివారెడ్డి, అతడి అనుచరుల దాడి చేశారు. చిన్నప్ప తలకు గాయాలు కావడంతో రాయచోటి ఆస్పత్రికి తర లించి చికత్స అందిస్తున్నారు. కాగా తెనాలి ఎమ్మెల్యే బాధితుడు సుధాకర్ గుంటూరు జిల్లా ఎస్పీని కలిశా డు. కోర్టు ఆదేశాల మేరకు రక్షణ కల్పించాలని ఎస్పీ కార్యాలయంలో సుధాకర్ విజ్ఞప్తి చేశారు. కుటుంబ భద్రతపై హైకోర్టులో పిటిషన్ వేసిన గొట్టిముక్కల సుధాకర్ తన కుటుంబసభ్యులకు వైసీపీ నేతల నుంచి ప్రాణహాని ఉందని, గుర్తుతెలియని వ్యక్తులు తెనాలిలో తమ ఇంటివద్ద సంచరిస్తున్నారని చెప్పారు. దాడి తర్వా త ఎమ్మెల్యేపై కేసు పెట్టారు కాని చర్యలు తీసుకోలేదని సుధాకర్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దాచేపల్లి పోలుసు లు ఏడుగురు టీడీపీ కార్యకర్తలను చిత్రహింసలు పెట్టారు. అల్లర్లకు పాల్పడ్డారంటూ ఈనెల 14వ ఏడుగురిని అదుపులోకి పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. నిన్న సాయంత్రం సత్తెనపల్లి కోర్టులో నిందితు లను పోలీసులు ప్రవేశపెట్టారు. పోలీసులు 2 రోజుల పాటు చిత్రహింసలు పెట్టారని కోర్టుకు నిందితులు తెలిపారు. వారిని వైద్య పరీక్షల నిమిత్తం కోర్టు గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించించారు. కాగా ఎటువంటి గాయాలు లేవని తప్పుడు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాసుత్రి వైద్యులను పోలీసులు బెదిరించినా వైద్యులు నిరాకరించారు. బాధితుల ఒంటిపైన పోలీసు లు కొట్టిన దెబ్బలు స్పష్టంగా కనపడుతున్నాయి. ఎన్టీ యార్ జిల్లా నందిగామ మండలం గోళ్ళమూడిలో వైసీపీ నేతలు అరచాకానికి పాల్పడ్డారు. టీడీపీకి ఓటు వేశారని ఓ మహిళను ఉపాధి పనులకు నిరాకరించా రు. ఆమె భర్త టీడీపీకి పని చేశారని భార్య రంగమ్మపై కక్ష కట్టారు. ఆమెకు ఉపాధి పనులు లేకుండా చేశారు.

## జమ్మలమడుగులో అభ్యర్థులను ఊరు దాటించిన పోలీసులు

జమ్మలమడుగులో 3 ప్రధాన పార్టీల అభ్యర్థులను పోలీసులు ఊరు దాటించారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డి, జమ్మలమడుగు బీజేపీ అభ్యర్థి ఆదినారా యణరెడ్డిని పోలీసులు హైదరాబాద్‌కు పంపించారు. కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిని జమ్మల మడుగు పంపారు. మూడు రోజులుగా ముగ్గురు అభ్యర్థులను గృహనిర్బంధం చేశారు. గ్రామంలో ఉంటే గొడవలు జరుగుతాయని అభ్యర్థులను పోలీసులు పంపించేశారు. జమ్మలమడుగు, దేవగుడి, నిడిజువ్విల లో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవ గుడిలో ఆదినారాయణరెడ్డి సోదరుల ఇళ్ల వద్ద పికెటింగ్ ఏర్పాటుచేశారు. ఇక్కడ 144 సెక్షన్ కొన సాగుతోంది. పోలింగ్ రోజు ఇరుపార్టీల మధ్య ఘర్షణ నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## టీడీపీ కార్యకర్త చెవి కోసేసిన వైసీపీ నేత



ప్రకాశం జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. టీడీపీకి ఓటు వేశాడనే కోపంతో పార్టీకార్యకర్త చెవిని వైసీపీ నేత కోసేశాడు. బాధితులు, స్థానికులు అందించిన సమాచా రం మేరకు...కనిగిరి నియోజకవర్గం..పందువ గ్రామా నికి చెందిన తిమోతి ఇటీవలే వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరాడు. ఎన్నికల సమయంలో ప్రభుత్వానికి వ్యతి రేకంగా బాగా ప్రచారం చేశాడు. ఈ నేపథ్యంలో తిమో తిపై స్థానిక వైసీపీ నేత గురవయ్య అక్కసు పెంచుకు న్నాడు.రోడ్డుపై వెళ్తున్న తిమోతిపై శుక్రవారం కొడవలి తో దాడి చేశాడు. ఈ దాడిలో తిమోతి చెవి తెగి పోయింది. గాయపడిన తిమోతిని కనిగిరి ఆసుపత్రిలో చేర్పించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫలితాల తరువాత హింస పెచ్చరిల్లే ప్రమాదం!

- కేంద్ర నిఘా వర్గాల హెచ్చరిక
- జూన్ 19 వరకు అప్రమత్తంగా ఉండాలని సూచనలు

అమరావతి: జూన్ 4న ఎన్నికల ఫలితాల తర్వాత ఏపీలో హింస జరిగే అవకాశం ఉందని కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఫలితాల తర్వాత ప్రతీకార దాడులకు అవకాశం ఉందని తెలిపాయి. జూన్ 19 వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు నిఘా విభాగం నుంచి హెచ్చరికలు అందాయి. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఘర్షణలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. ముఖ్యంగా తిరుపతి, పల్నాడు, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. ఏపీలో మే 13న ఎన్నికలు జరగ్గా, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. పోలింగ్ సందర్భంగా చెలరేగిన ఉద్రిక్తతలు ఇప్పటికీ కొనసాగుతుండగా, జూన్ 4న ఫలితాల వెల్లడితో పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఏపీలో ఈసారి ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయి. పోలింగ్ ముగిసిన తర్వాత కూడా హింసాత్మక ఘటనలు పెచ్చరిల్లాయి. ఇప్పటికే సీఎస్, డీజీపీని ఢిల్లీకి పిలిపించి ఈసీ ప్రశ్నించింది. ఏపీలో హింసాకాండపై ఎప్పటికప్పుడు ఈసీ సమాచారం తెప్పించుకుంటోంది. హింసాకాండకు కొమ్ముకాసిన పోలీస్ అధికారులపై కొరడా ఝుళిపిస్తోంది. మునుపెన్నడూ లేనంతగా ఏపీలో ఎన్నికల కోడ్ వచ్చాక పెద్ద సంఖ్యలో పోలీసులు, అధికారులపై వేటు పడింది.

ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రాష్ట్రంలో దాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల తాజా హెచ్చరికలు దేనికి సంకేతం అనే చర్చ వస్తోంది. ఇంటలిజెన్స్ వర్గాల హెచ్చరికలు వైసీపీ ఓటమి ఖాయమని జరుగుతోన్న ప్రచారానికి నిదర్శనంగా భావిస్తున్నారు. అయితే, కేంద్ర నిఘా వర్గాలు వైసీపీ ఓడిపోతుందనో, కూటమి అధికారం చేపడుతుందనో స్పష్టం చేయలేదు.

కాని, ఎన్నికల ఫలితాల తర్వాత కూడా అల్లర్లు జరిగే అవకాశం ఉందన్న హెచ్చరికలతో రాష్ట్రంలో విజయం ఎవరిని వరిస్తుందనే విషయంపై రాజకీయ విశ్లేషకులు ఓ అవగాహనకు వస్తున్నారు. ఇప్పటికే వైసీపీ నేతలు చాలాచోట్ల రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ తోపాటు రిగ్గింగ్ జరిగిందని ఆరోపణలు చేస్తుండటం వారిలో ఓటమి భయానికి సంకేతమనే అభిప్రాయాలు వస్తున్నాయి. తాజాగా కేంద్రం అల్లర్లు జరిగే అవకాశం ఉందని అప్రమత్తం చేసిందంటే వైసీపీ అధికారం కోల్పోవడం ఖాయమని, ఆ ఓటమిని జీర్ణించుకోలేక ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అల్లర్లకు తెగబడే అవకాశంఉందని హెచ్చరించి ఉండొచ్చునని విశ్లేషిస్తున్నారు.

### తెనాలి ఎమ్మెల్యే-ఓటరు చెంపదెబ్బ వ్యవహారం

## భద్రత కల్పించాలంటూ ఎస్పీని కలిసిన బాధితుడు



గుంటూరు: పోలింగ్ రోజు ఎమ్మెల్యే చేతిలో చెంపదెబ్బ తిని, వెంటనే ఎమ్మెల్యే చెంప చెళ్లుమనిపించిన వ్యక్తి తాజాగా భద్రత కోసం జిల్లా ఎస్పీని ఆశ్రయించా డు. గుంటూరు జిల్లా తెనాలిలో క్యూలైన్‌లో కాకుండా, నేరుగా పోలింగ్ బూత్‌లోకి వెళ్లేందుకు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ ప్రయత్నించగా, ఓటరు గొట్టిముక్కల సుధాకర్ అడ్డుకున్నాడు. దాంతో సుధాకర్‌పై ఎమ్మెల్యే అన్నా బత్తుని చేయిచేసుకోగా, తిరిగి సుధాకర్ కూడా ఎమ్మెల్యే చెంప చెళ్లుమనిపించారు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే అనుచరులు సుధా కర్‌పై మూకుమ్మడిగా దాడి చేసి, తీవ్రంగా గాయపరిచారు.కాగా,గొట్టి ముక్కల సుధా కర్ శుక్రవారం గుంటూరు జిల్లా ఎస్పీని కలిశారు. కోర్టు ఆదేశాల మేరకు తనకు రక్షణ కల్పించాలని ఎస్పీని కోరారు. తన కుటుంబ సభ్యులకు వైసీపీ నేతల నుంచి ప్రాణహాని ఉందని తెలియజేశారు. గుర్తు తెలియని వ్యక్తులు తమ ఇంటి వద్ద సంచరి స్తున్నారని సుధాకర్ ఆందోళన వ్యక్తం చేశా రు. దాడి తర్వాత ఎమ్మెల్యేపై కేసు పెట్టినా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

# షర్మిల పిటిషన్.. కడప కోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు గురించి మాట్లాడొద్దంటూ కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఎన్నికల ప్రచారంలో వివేకా హత్య కేసును వైఎస్ షర్మిల ప్రధానంగా ప్రస్తావించిన సంగతి తెలిసిందే. వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్‌కు జగన్ మళ్లీ టికెట్ ఇచ్చారంటూ ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు నేరస్తులకు, ధర్మం వైపు నిలబడ్డ వారికి మధ్య జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో, వివేకా హత్య కేసు గురించి మాట్లాడకుండా షర్మిలకు ఆదేశాలు జారీ చేయాలంటూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు కడప కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన కడప కోర్టు... వివేకా హత్య కేసు గురించి మాట్లాడొద్దని ఏప్రిల్ 16న ఆదేశాలు జారీ చేసింది. కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై షర్మిల హైకోర్టును ఆశ్రయించగా పిటిషన్‌ను కొట్టేసింది. దీంతో ఆమె సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్ పై శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కడప కోర్టు ఆదేశాలు గతంలో తాము ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా ఉన్నాయని... వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రతివాదుల వాదనలను కూడా వినకుండా



ఏకపక్షంగా ఆదేశాలు జారీ చేశారని తెలిపింది. కడప కోర్టు ఆదేశాలపై స్టే విధిస్తున్నామని... తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాత చేపడతామని చెప్పింది. ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది.

# ఈ-ఆఫీస్ సీన్ రివర్స్!

- అప్‌గ్రేడేషన్ ప్రక్రియ ఇప్పుడొద్దన్న ఈసీ
- చంద్రబాబు లేఖపై స్పందించిన సీఈఓ
- వాయిదా వేసినట్లు ప్రకటించిన ఎన్ఐసీ
- కొద్దిరోజులు మూసేసి, రికార్డులు మాయం చేసేందుకు జగన్ సర్కార్ కుయుక్తులు
- అడ్డుకట్ట వేసిన ఈసీ

అమరావతి(చైతన్యరథం): ఈ-ఆఫీస్ అప్ గ్రేడేషన్ పేరుతో రహస్య జీవోలు, కీలక రికార్డులను మాయం చేయాలనుకున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ఎన్నికల సంఘం చెక్ పెట్టింది. 'ఈ-ఆఫీస్' అప్‌గ్రేడేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ, వార్డు సచివాలయాలకు 'ఈ-ఆఫీస్'ను విస్తరించడం, ప్రస్తుతం వాడుకలో ఉన్న వెర్షన్‌ను అప్‌గ్రేడ్ చేసే పేరుతో ఈ నెల 17 నుంచి 25 వరకు ఈ- ఆఫీసును మూసివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమైన ఫైళ్లను మాయం చేసేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందంటూ విమర్శలు వెల్లువెత్తాయి.

దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబు పలు అనుమానాలు లేవనేత్తారు. కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే దాకా ఈ-ఆఫీసు అప్‌గ్రేడ్ చేసే ప్రక్రియను నిలిపి వేసేలా సీఎస్‌ను ఆదేశించాలంటూ గవర్నర్‌కు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ)కి లేఖలు రాశారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న ఈ సమయంలో ఈ-ఆఫీస్ వెర్షన్ మార్పు కోసం నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఇప్పటికే పలు కీలకమైన రికార్డులు మాయమైనట్లు తెలిసిందన్నారు. గతంలో సీఐడీ అధి కారులు కొన్ని ఫైళ్లను అనుమతి లేకుండా కాల్చేసింది. దీనిపై తాము ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసు కోలేదన్నారు. కీలకమైన ఫైళ్లు, రికార్డులను భద్రంగా ఉంచాలని కోరారు. ఈ-ఆఫీసు అప్‌గ్రేడేషన్ పేరిట వైసీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు.

చంద్రబాబు లేఖపై సీఈఓ స్పందించారు. ఈ-ఆఫీస్ అప్ గ్రేడేషన్‌పై ఎన్ఐసీ (నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్) ప్రతినిధులతో శుక్రవారం మాట్లాడిన సీఈఓ... విపక్షాల అభ్యంతరాలతో ఈ-ఆఫీస్‌ను అప్ గ్రేడ్ చేసే కార్యక్రమాన్ని ప్రస్తుతానికి నిలిపి వేయాలని స్పష్టం చేశారు. అనంతరం, సాంకేతిక కారణాలతో ఏపీలో ఈ-ఆఫీస్ అప్ గ్రేడేషన్‌ను వాయిదా వేస్తున్నట్లు ఎన్ఐసీ వెల్లడించింది. తొలుత ఈనెల 17 నుంచి 25 వరకు ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ చేపట్టనున్నట్లు ఇప్పటికే ఎన్ఐసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ ఆదేశాల నేపథ్యంలో తదుపరి షెడ్యూలును తర్వాత విడుదల చేస్తామని ప్రభుత్వ శాఖలకు సమాచారం అందించిం ది. ప్రస్తుతం ఉన్న ఈ-ఆఫీస్ వెర్షన్‌తోనే విధులు నిర్వ హించాలని అన్ని ప్రభుత్వ విభాగాలను ఆదేశించింది.

ఆపద్ధర్మ ప్రభుత్వం ఉన్నప్పుడు, ముఖ్యంగా ప్రజా తీర్పు ఈవీఎంల్లో ఉన్నప్పుడు ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు తీసుకోకూడదు. కానీ ఏపీ అధికారుల తీరే వేరు. గత ఐదేళ్లుగా జరిగిందంతా రహస్య పాలనే. ఏ జీవోల్లో ఏముందో ఎవరికీ తెలియదు.జీవోల వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు. ఆ విషయంలో హైకోర్టు పలుమార్లు మొట్టికాయలు తిన్నా ప్రభుత్వ తీరులో మార్పు లేదు. 2008లో ప్రారంభం అయిన జీవోఐఆర్ వెబ్‌సైట్‌ను జగన్ అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత మూసేశారు. అప్పట్నుంచి ప్రభుత్వ నిర్ణయాల తాలూకు డేటా, ఫైల్స్ అన్నీ ఈ-ఆఫీస్‌లోనే ఉంటున్నా యి. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ పేరుతో ఈ-ఆఫీస్‌ను కొద్దిరోజులు మూసేసి, అన్నీ మాయం చేయాలనుకు న్నారు. కానీ చంద్రబాబు ఫిర్యాదుతో సీన్ రివర్స్ అయింది.

## ఎన్నికల అనంతర హింసపై..
## ఈసీ ఆదేశాలు అమలు చేయాలి

*- డీజీపీకి టీడీపీ నేత వర్ల రామయ్య లేఖ*



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అమలు చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య డిమాండ్ చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలన్న ఈసీ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు శుక్రవారం వర్ల రామయ్య లేఖ రాశారు. హింసకు పాల్పడిన వారిపై ఐపీసీ, ఇతర చట్టబద్ధమైన కేసులతో ఎఫ్ఆర్ నమోదు చేయాలని కోరారు. ఎన్నికల నాడు, మరుసటి రోజు జరిగిన కొన్ని హింసాత్మక ఘటనలకు సంబంధించిన ఆధారాలను అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని కొందరు పోలీసు అధికారులు ఇప్పటికీ ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించటంలేదు. వైసీపీ నాయకులతో కుమ్మక్కయి శాంతి భద్రతలకు విఘాతం కలిగించారనడానికి క్షేత్ర స్థాయిలో చోటు చేసుకున్న ఘటనలు, పరిస్థితులు, మీడియాలో వచ్చిన కథనాల ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. ఈ ఘటనలపై నిష్పాక్షికంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కౌంటింగ్ రోజున పోలీసు అధికారులు తటస్థ వైఖరితో విధులు నిర్వహించేలా, ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని వర్ల రామయ్య కోరారు. డీజీపీతో పాటు ఏపీ ఎలక్షన్ ఇన్‌ఛార్జి అవినాష్, ఎన్నికల పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారులు /రిటర్నింగ్ అధికారులతో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా వర్ల రామయ్య లేఖ రాశారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత కట్టుదిట్టం చేయాలి

- నిర్దేశిత భద్రతా ప్రమాణాలు పాటించేలా ఆర్వోలను ఆదేశించాలి
- సీఈఓకు మాజీమంత్రి దేవినేని లేఖ



అమరావతి(చైతన్యరథం): స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిర్దేసిత భద్రతా ప్రమాణాలను రిటర్నింగ్ అధికారులు కచ్చితంగా పాటించాలని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కి శుక్రవారం దేవినేనా లేఖ రాశారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రమాణాలను, నియమాలను కొందరు రిటర్నింగ్ అధికారులు ఉల్లంఘించిన కారణంగా స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతకు సంబంధించి తమ ఫిర్యాదులను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. తిరుపతి పద్మావతి మహిళా యూనివర్శిటీలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల సమీపంలో సుమారు వంద మందికి పైగా వైసీపీ గూండాలు ఇటీవల టీడీపీ అభ్యర్థిపై మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. గుంటూరు, నాగార్జున యూనివర్శిటీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంల పక్కనే ఉన్న సెమినార్ హాల్‌లో 450 మంది పోలీసు సిబ్బందితో కలిసి సిద్ధం పోస్టర్‌తో సీఎం సెక్యూరిటీ ఎస్పీ అట్టాడ బాబ్జీ నేతృత్వంలో సిబ్బంది సమావేశం నిర్వహించారు. విజయనగరంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌ల వివరాలపై వైసీపీ నేతలకు నేతలకు మాత్రమే సమాచారం అందించి పోస్టల్ బ్యాలెట్లను స్ట్రాంగ్ రూమ్ నుండి తరలించారు. ఈ నేపథ్యంలో వైసీపీ అరాచకాలను దృష్టిలో పెట్టుకుని స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పోలింగ్ రోజు, మరుసటి నాడు జరిగిన హింసను దృష్టిలో ఉంచుకుని ఆయా నియోజకవర్గాల్లో కౌంటింగ్ రోజున ప్రజలు, కార్యకర్తల ఆస్తులను కాపాడేందుకు రాజకీయ హింసను అదుపులో పెట్టాలి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకునేలా డీఈఓ/ఆర్వోలను ఆదేశించాలి. రాష్ట్ర ఎన్నికల సంఘంతో పాటు ఏపీ ఎలక్షన్ ఇన్‌ఛార్జ్ అవినాష్, ఎన్నికల పరిశీలకులు, డీజీపీ, జిల్లా ఎన్నికల అధికారులు/రిటర్నింగ్ అధికారులతో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా దేవినేని లేఖ రాశారు.

## సీఎస్, డీజీపీపై ఈసీ చర్యలు తీసుకోవాలి
### డీఎస్పీ చైతన్యపై ఉపేక్ష ఎందుకు: కనకమేడల



అమరావతి: రాష్ట్రంలో పోలింగ్ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఏపీ ప్రభుత్వాన్ని టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఒకవైపు రాష్ట్ర ఉన్నతాధికారులపై ఈసీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా... మరోవైపు వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు కొందరు స్థానిక పోలీసులు ఇప్పటికీ సహకరిస్తూనే ఉన్నారని ఆరోపించారు. తాడిపత్రితో తనకు సంబంధం లేకపోయినా... రాజంపేట డీఎస్పీ చైతన్య చేస్తున్న అరాచకాలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలింగ్ రోజు నుంచి అనేక ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా... కేవలం మూడు నాలుగు ప్రాంతాల్లోనే అల్లర్లు జరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారని మండిపడ్డారు.

ఈ హింస ఉత్తరాంధ్రకు కూడా పాకింది. టీడీపీకి ఓటు వేశారని విశాఖలో ఒక కుటుంబంపై వైసీపీ రౌడీ మూకలు పాశవికంగా దాడిచేశారు. వారిపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేయాలన్నారు. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీలపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో సరిపెట్టకుండా వారిద్దరిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో తాము ఇచ్చిన పలు ఫిర్యాదులపై ఈసీ సమయానుకూలంగా స్పందించి ఉంటే... కొంత వరకు వైసీపీ దౌర్జన్యాలను నివారించగలిగే వారన్నారు. రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగా జరపడంలో అధికార యంత్రాంగం విఫలం అవ్వడానికి, పలు అంశాల్లో సీఎస్ జోక్యం చేసుకోవడమే కారణమని ఆరోపించారు. పల్నాడు జిల్లాలో అధికార వైఎస్సార్సీపీ నేతలు, గూండాలు నడిరోడ్డుపై మారణాయుధాలతో కవాతు చేసినా, దాడులు చేస్తారనే సమాచారం ఇచ్చినా.... పోలీసు యంత్రాంగం, ఉన్నతాధికారులు స్పందించకపోవడం చూస్తుంటే ప్రభుత్వమే హింసను ప్రోత్సహించినట్లుగా కనిపిస్తోందన్నారు. రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు... పల్నాడులో మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడంతోపాటు... కేంద్ర బలగాల సంఖ్య పెంచాలని కోరారు. పల్నాడు, తిరుపతి, తాడిపత్రి తరహా... హింసాత్మక ఘటనలు, తెలుగుదేశం కార్యకర్తలు, సానుభూతి పరులపై దాడులు విస్తరించకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఏపీ ప్రభుత్వాన్ని కనకమేడల కోరారు.

# అధికార మార్పు తథ్యం..

# ఇసుకాసురులకు శిక్ష ఖాయం

## స్పష్టం చేసిన టీడీపీ నేత ఆనందబాబు

- ఎన్జీటీ, సుప్రీంకోర్టు తప్పుబట్టినా యథేచ్ఛగా ఇసుక దోపిడీ
- దోపిడీలో తాడేపల్లి ప్యాలెస్‌కు చేరిన రూ.40 వేల కోట్లు
- వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి కనుసన్నల్లోనే అక్రమ తవ్వకాలు
- సుప్రీం ఆదేశాలమేరకు కమిటీలు వేసి, దోపిడీదారులపై చర్యలు తీసుకోవాలి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో అధికార మార్పు తథ్యమని, ఇసుక దోపిడీదారులు మూల్యం చెల్లించుకోవటం ఖాయమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనందబాబు స్పష్టం చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ), సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా రాష్ట్రంలో యథేచ్ఛగా ఇసుక దోపిడీ సాగుతోందని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆనందబాబు మాట్లాడుతూ ప్రభుత్వం మారిన తరువాత ఇసుక దొంగలెవరినీ వదిలిపెట్టేది లేదన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తన ఆదేశాలను పట్టించు కోకపోవడంపై ధర్మాసనం మండిపడింది. అక్రమ తవ్వకాలు నిలిపేసేందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలను ఆపాలని గత ఏడాది మార్చిలో ఎన్జీటీ ఆదేశాలు ఇచ్చింది. అయినా అక్రమ తవ్వకాలను అడ్డుకోలేదు. ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇసుకను తవ్వేశారు. జగన్ రెడ్డి కనుసన్నల్లో రూ.40 వేల కోట్ల మేర ఇసుక దోపిడీ జరిగింది. ఈ దోపిడీలో గనులశాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి కీలక పాత్రధారిగా వ్యవహరించాడు. మైనింగ్, ఫారెస్ట్ మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి ఏ విధంగా దోచుకుంటున్నాడో గతంలోనే నిరూపించాం. ఎన్జీటీ, సుప్రీంకోర్టు ఆదేశాలు లెక్క చేయకుండా ఇష్టానుసారంగా అక్రమంగా ఇసుక తవ్వకాలను సాగిస్తున్నారు. అక్రమ తవ్వకాలు జరగలేదంటూ రాష్ట్రంలో ఉన్న కలెక్టర్లందరూ కూడబలుక్కున్నట్లుగా ఒకేరకమైన నివేదికను ఇచ్చి కోర్టును మభ్యపెటారు. సుప్రీంకోర్టు అడిగితే కేసులు నమోదు చేశామని అధికారులు చెబుతున్నారు. ఎవరి మీద కేసులు పెట్టారో వెంకటరెడ్డి చెప్పాలి. రాష్ట్రంలో భారీ యంత్రాలతో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని కేంద్రపభుత్వ అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ కమిటీ నివేదికలో స్పష్టంగా పేర్కొంది. దానిపైనా చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో అధికారుల తీరు దున్నపోతుమీద వర్షం పడినట్లుగా ఉందని ఆనందబాబు దుయ్యబట్టారు.



మొత్తం కక్కిస్తాం

రాష్ట్రంలో ప్రభుత్వం మారబోతోంది. అక్రమ తవ్వకాలకు సహకరించిన అధికారులు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. టీడీపీ హయాంలో ఉచిత ఇసుక పాలసీతో ప్రజలకు మేలు చేస్తే సిగ్గులేకుండా చంద్రబాబుపై కేసులు పెట్టారు. కృష్ణా, గోదావరి నదుల్లో ఇసుక అక్రమాలు జరుగుతున్నా ఎటువంటి అక్రమాలు జరగలేదని వెంకటరెడ్డి సుప్రీంకోర్టులో చెప్పారు. అధికారం పోతే ఈవెంకటరెడ్డి పారిపోవచ్చని అనుకుంటున్నాడేమో.. ఎక్కడికి పారిపోలేడు. నిలబెట్టి మొత్తం కక్కిస్తాం. మైనింగ్‌లో ఎటువంటి అనుభవం లేని జేపీ వెంచర్స్, జీసీకేసీ, ప్రతిమ లాంటి బినామీ కంపెనీలను అడ్డం పెట్టుకుని వేల కోట్లు దోచుకున్నారు. జేపీ వెంచర్స్‌కు ఇసుక కాంట్రాక్ట్ ఇవ్వడంతో రూ. 1500 కోట్లు ప్రభుత్వానికి వస్తుందని చెప్పి... మళ్లీ జగన్న కాలనీలు, పాఠశాలల్లో నాడు-నేడు పనులకు ఇసుక సరఫరా చేశారని చెప్పి అదే కంపెనీకి ఎదురు కోట్లు కట్టబెట్టారు. కోర్టులు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా దోపిడీ మాత్రం ఆగలేదు. ఈ దోపిడీపై సుప్రీంకోర్టు తాజాగా తీవ్రంగా ఆక్షేపించింది. దీనికి వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి, ముఖ్యమంత్రికి తాబేదారుగా పనిచేస్తున్న సీఎంఓ అధికారి ధనుంజయ్‌రెడ్డి సమాధానం చెప్పాలి. వీరందరూ ఈ దోపిడీలో పాత్రదారులు. జగన్ రెడ్డి ప్యాలెస్ కు డబ్బులు చేరవేయడంలో వీరిదే కీలక పాత్ర. ఇసుక తవ్వకాలకు అనుమతి లేని ప్రదేశంలో ధవళేశ్వరం దగ్గర డ్రెడ్జింగ్ పేరిట ఇసుకను దోచుకుంటున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. దోపిడీపై పూర్తి ఆధారాలు ఉన్నాయి.

జగన్‌రెడ్డితో పాటు అధికారులు అందరూ మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఇప్పటికైనా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వెంటనే కమిటీలు ఏర్పాటు చేసి, దోపిడీదారులపై చర్యలు తీసుకోవాలి. లేదంటే కోర్టు ధిక్కరణ కింద అధికారులకు శిక్ష తప్పదు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పు చేసిన వారంతా జైలుకు వెళ్లడం ఖాయమని ఆనందబాబు స్పష్టం చేశారు.

# వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా రాదు

- ఓటమి ఖాయమని జగన్‌రెడ్డి మాటల్లోనే తేలిపోయింది
- కప్పిపుచ్చేందుకు సజ్జల పాట్లు
- మంత్రుల్లో ఒక్కరూ గెలవరు
- అరాచకాలకు కొమ్ముకాసిన వాళ్లను వదిలేది లేదు
- స్పష్టం చేసిన మాజీమంత్రి దేవినేని



అమరావతి(చైతన్యరథం): జూన్ 4న ఎన్నికల ఫలితాలతో జగన్‌రెడ్డికి దిమ్మతిరగటం ఖాయమని, వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా రాదని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఉద్ఘాటించారు. జగన్‌రెడ్డి మాటల్లోనే వైసీపీ ఓటమిని స్పష్టమవుతోందని, దాన్ని కప్పిపుచ్చి కార్యకర్తలను మభ్యపెట్టేందుకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రయత్నిస్తున్నాడన్నారు. అందుకే హడావుడిగా మీడియా ముందుకు వచ్చి అబద్ధపు ప్రచారాలకు తెరలేపాడని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో దేవినేని మాట్లాడుతూ జగన్‌రెడ్డి మాటలను వైసీపీ కార్యకర్తలే నమ్మడంలేదన్నారు.

నేడు తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటిపై టీడీపీ నేతలు దాడి చేశారని ఏపీ గోబెల్స్ సజ్జల అసత్య ప్రచారానికి తెరలేపాడు. ముఖ్యమంత్రి లండన్ పారిపోతున్నాడు.

మంత్రి పెద్దిరెడ్డి తన పీఎల్ఆర్ కంపెనీ వెహికిల్స్ అన్నీ ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు తరలిస్తున్నారు. సజ్జల సొల్లు కబుర్లు ఎవరూ నమ్మరు. గెలుపు మీద కేఏ పాల్ కాన్ఫిడెన్స్ ఎలా ఉందో... జగన్‌రెడ్డి కాన్ఫి డెన్స్ కూడా అంతే స్థాయిలో ఉంది. సోషల్ మీడియాలో ట్రోల్స్ దీనిని స్పష్టం చేస్తున్నాయి. వైసీపీ నేతలు ఇకనైనా పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని దేవినేని అన్నారు.

### ముంచేసిన ల్యాండ్ చట్టం

ల్యాండ్ టైటిలింగ్ యాక్టే వైసీపీని ముంచింది. తాత, ముత్తాతలు ఇచ్చిన భూములను కొట్టేయాలని, దోచుకోవాలని చేసిన చట్టమే వైసీపీకి ఉరితాడయింది. ప్రజల్లో తిరుగుబాటు వచ్చింది. ఆ తిరుగుబాటు ఫలితమే జనసునామీ. ఆ దెబ్బకు వైసీపీ నేతల కళ్లు బైర్లుకమ్మాయి. మంత్రుల్లో ఒక్కరు కూడా ధైర్యంగా మీడియా ముందుకు వచ్చి గెలుస్తామని చెప్పటంలేదు. మంత్రులందరూ ఓడిపోతున్నారని దేవినేని స్పష్టం చేశారు.

### డీఎస్పీ చైతన్యపై చర్యలేవీ..

తాడిపత్రిలో దివ్యాంగుడిపై దాడి చేసిన డీఎస్పీ చైతన్యను ఇంతవరకు సస్పెండ్ చేయకుండా సీఎస్, డీజీపీలు ఏ కారణంతో కాపాడుతున్నారు. విశాఖలో మహిళల తలలు పగల కొట్టారు. పల్నాడులో సర్పంచ్ ఇంటిపై దాడిచేశారు. వీటికి సీఎస్ జవహర్ రెడ్డి, సజ్జల, పోలీసు ఉన్నతాధికారులు ఏమి సమాధానం చెబుతారు. జగన్‌రెడ్డి హింసకు కొమ్ముకాసిన అధికారుల్లో కొందరు ఈసీ చర్యలకు బలయ్యారు. తప్పుచేసి, మళ్లీ కూటమిపై అసత్య ప్రచారం చేస్తున్నారు.

వైసీపీకి ప్రతిపక్ష కూడా హోదా దక్కదు. సజ్జల కళ్లల్లో ఓటమి భయం కనిపిస్తోంది. లండన్ వెళ్లిన జగన్‌రెడ్డి తిరిగివస్తాడోలేదో అనే సందేహం కూడా సజ్జల మాటల్లో కనిపిస్తోంది. వైసీపీ సోషల్ మీడియా చీఫ్ సజ్జల భార్గవ్‌రెడ్డి జెండా పీకేసి హైదరాబాద్ వెళ్లిపోయాడు. వైసీపీ సోషల్ మీడియా దుకాణం బందయింది. జగన్ మాటలు కార్యకర్తల్లో నమ్మకం కలిగించలేకపోవటంతో సజ్జల మీడియా ముందుకు వచ్చి అసత్యాలు మాట్లాడుతున్నాడని దేవినేని విమర్శించారు.

### వదిలిపెట్టేది లేదు

ఓడిపోతున్నామన్న ఫ్రస్టేషన్‌లో తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని అరాచకాలు సృష్టించి టీడీపీ కార్యకర్తలు, నాయకుల రక్తం కళ్లచూసిన జగన్‌రెడ్డి, ఆయన తాబేదారులుందరూ మూల్యం చెల్లించుకోక తప్పదు. సజ్జల రామకృష్ణారెడ్డి, సీఎంఓ అధికారి ధనుంజయ్‌రెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి, ఐపీఎస్ అధికారులు రఘురామిరెడ్డి, పీఎస్ఆర్ ఆంజనేయులు, ఆర్థికశాఖ కీలక అధికారి సత్యనారాయణలాంటి అధికారులు, నాయకులను వదిలిపెట్టేది లేదు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిద్ధం పాటలు పెట్టుకుని డ్యాన్స్‌లు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు పాస్‌పోర్టులు, వీసాలు సిద్ధం చేసుకుని పారిపోయే పనిలో ఉన్నారని దేవినేని ఎద్దేవా చేశారు.

### వైసీపీ పాలనకు ముగింపు పలికారు

ప్రజల్లో వచ్చిన చైతన్యంతో రాష్ట్రంలో ఎక్కడిక్కడ సిద్ధం స్టికర్లు తీసేస్తున్నారు. వైసీపీ బ్యానర్లు తొలగిస్తున్నారు. దోపిడీ, అరాచక పాలనకు ఓటు రూపంలో చరమగీతం పాడారు. జగన్‌రెడ్డికి పిచ్చి పీక్‌స్టేజ్ కి వెళ్లిందని జనం నవ్వుకుంటున్నారు. ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలిచిన ప్రజా వెల్లువలో వైసీపీ కొట్టుకు పోయింది. వైసీపీ నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరు. వైసీపీ గుండాలు ఇళ్లలో పెట్రోలు బాంబులు పెట్టుకుని దాడులు చేస్తున్నారంటే.. ఆ పార్టీ హింసను మాత్రమే నమ్ముకున్నదనే విషయం స్పష్టమయింది. వైసీపీ ఓటమి ఖాయమని.. కూటమి గెలిస్తే కటకటాల్లోకి పోవాల్సి వస్తుందనే భయంతో సిట్ అధికారి రఘురామిరెడ్డి సీఐడీ పెట్టిన తప్పుడు కేసుల ఫైళ్లు తగలబెట్టించిన విధంగానే నేడు ఈ-ఆఫీసులోల్ కీలక డాక్యుమెంట్లు మాయం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని దేవినేని విమర్శించారు.

చైతన్యరథం

# జోగి రమేష్ ఓ వలస పక్షి



**- ఎన్నికల ఫలితాల అనంతరం అడ్రస్ ఉండడు**

**- పెనమలూరు కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ వెల్లడి**

పెనమలూరు (చైతన్యరథం): జోగి రమేష్ అనే వ్యక్తి నియోజకవర్గానికి వచ్చిన ఓ వలస పక్షిలాంటి వాడని, జూన్ 4 అనంతరం ఆ వలస పక్షి అడ్రస్ ఉండదని పెనమలూరు కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ వెల్లడించారు. జోగి రమేష్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని, ఇబ్రహీంపట్నంలో నివాసముండే అతని కుటుంబ సభ్యులకు పెనమలూరులో ఓటు హక్కు ఎలా వచ్చిందని బోడె ప్రసాద్ ప్రశ్నించారు. రెవిన్యూ అధికారులతో పాటు ఉయ్యూరు, పెదన, కంకిపాడు స్టేషన్లో పనిచేసే సీఐ, ఎస్ఐలను సైతం పెనమలూరుకు బదిలీ చేయించుకుని ఎన్నికల్లో అనేక అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని విధాలుగా మభ్యపెట్టాలని చూసినా, మైలవరం, పెదన, పటమట నుంచి రౌడీ షీటర్లను దింపి హడావిడి చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు ఏమాత్రం వెనకడుగువేయలేదన్నారు. పోరంకి ప్రాంతం టీడీపీకి కంచుకోట అని అక్కడ కావాలనే గంటపాటు పోలింగ్ నిలిపేసి ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేశారని అన్నారు. ఎన్నికల వేళ జోగి రమేష్ నేరుగా అల్లర్లకు పాల్పడితే అతనిపై పోలీసులు ఒక్కకేసు కూడా నమోదు చేయలేదన్నారు. జోగి రమేష్‌ని చూసుకుని టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వ్యక్తులకు కొద్దిరోజుల్లోనే వడ్డీతో సహా చెల్లిస్తామని బోడె ప్రసాద్ హెచ్చరించారు. మా కార్యకర్తలను అదుపులో ఉంచుకున్నాం కాబట్టే... జోగి రమేష్ ఈరోజు పోరంకి దాటి వెళ్లగలిగారని, ఎన్నికల విధుల్లో పెనమలూరు సీఐ పూర్తిగా విఫలం చెందారని ధ్వజమెత్తారు. గత 20 ఏళ్ళ చరిత్రలో పెనమలూరు నియోజకవర్గంలో ఏనాడూ ఘర్షణలు జరగలేదని, కులాల పేరుతో నియోజకవర్గంలో అల్లర్లు చేసే ప్రయత్నం జోగి రమేష్ చేశారని అన్నారు. జోగి రమేష్ బంధువులు సైతం టీడీపీకే ఓటు వేశారని, జూన్ 4న జోగి ఇంటికే పరిమితం కావడం ఖాయమన్నారు. టీడీపీ కూటమి 100 శాతం అధికారం చేపడుతుందని, ఫలితాల తర్వాత జగన్ అడ్రెస్ గల్లంతు అవుతుందని బోడే ప్రసాద్ పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కృష్ణా జిల్లా తెలుగుయువత అధ్యక్షులు దండమూడి చౌదరి, కంకిపాడు మండల పార్టీ అధ్యక్షులు సూదిమల్ల రవీంద్ర, కానూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అంగిరేకుల మురళి, నాయకులు మాదు రామకృష్ణ, చలసాని రాము తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో విజయం సాధించి మీకు కానుకగా ఇస్తాను

**- టీడీపీ అధినేత చంద్రబాబును కలిసి వెనిగండ్ల రాము**

గుడివాడ (చైతన్యరథం): గుడివాడలో విజయం సాధించి మీకు కానుకగా ఇస్తాను... ఇది నా హామీ అని నియోజకవర్గ కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. శుక్రవారం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును హైదరాబాద్‌లో వెనిగండ్ల రాము మర్యాదపూర్వకంగా కలిశారు. గుడివాడలో టీడీపీకి వేలాది మెజారిటీ రావడం ఖాయమని, గుడివాడ సీటు మీకు కానుకగా ఇస్తానని వెనిగండ్ల రాము వెల్లడించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో గుడివాడ ప్రజలకు నేను ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సహకరించాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా గుడివాడ ప్రజలు త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యలపై తాను దృష్టి పెట్టాలని అనుకుంటున్నానని ఆ విషయంలో తనకు సహకరించాలని రాము కోరారు. రాబోవు ఐదేళ్లలో సరికొత్త గుడివాడను రూపొందించడంలో... మీరు చేసే ప్రతి పనికి అండగా ఉంటానని రాముకు చంద్రబాబు భరోసా కల్పించారు. తనను అన్ని విధాలుగా ప్రోత్సహించి... తనలో స్ఫూర్తి నింపారంటూ చంద్రబాబుకు రాము ధన్యవాదాలు తెలిపారు.



# టీడీపీ కార్యకర్తలపై దాడి చేయడం హేయం!

**– మండిపడ్డ పాశిం సునీల్ కుమార్, నరసింహయాదవ్**



గూడూరు (చైతన్యరథం) : ఎలక్షన్ సమయంలో వైసీపీ వర్గీయులు టీడీపీ కార్యకర్తను తీవ్రంగా గాయపరచి, వారిపై దాడి చేయడం హేయమైన చర్య అని నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరై చింతవరం ఘటన పై ప్రెస్ మీట్ నిర్వహించారు.వారు మీడియాతో మాట్లాడుతూ... ఎలక్షన్ లలో మా కార్యకర్త జాలారి గోపాల్ పార్టీకి పనిచేస్తున్నారని కక్ష కట్టి తీవ్రంగా గాయపరిచి.. వారిపై దాడిచేశారు. అతడు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఎలక్షన్ జరుగుతున్న సమయంలో విష్ణు వర్ధన్ రెడ్డి అనే రౌడీ షీటర్ వచ్చి అన్ని బూతులు సందర్శిస్తుంటే అతనికి అనుమతి ఇచ్చారని వాపోయారు. ఓటేయని వారిని కొట్టుకుంటూ చంపుకుంటూ పోవడం ఎంతవరకు సమంజసమని సునీల్ మండిపడ్డారు. విష్ణు వర్ధన్ రెడ్డి ఇంత చేస్తున్నా.. డిఎస్పీ, ఎస్ఐ, పోలీసులు ఇంత జరుగుతున్న ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నామన్నారు. అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న పట్టించుకునే నాదుడే లేడు. ఏది న్యాయమో దాడిలో పాల్గొన్న యువత తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు. బాధితుడి గోపాల్ వాగ్మూలం తీసుకోలేదు. కేసును నీరు గారుస్తున్నారు. మీ ఇళ్లలో వాళ్లకు ఇలా జరిగితే ఇలానే స్పందిస్తారా సార్ అంటూ మీడియా ముఖంగా ప్రశ్నించారు. వెంటనే 307 కేసు నమోదు చేయాలని.. విష్ణు వర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేసి జైలుకు పంపాలి. లేదంటే ఇంకా విచ్చలవిడి దౌర్జన్యాలు జరుగుతాయని.. ఆపేవాడు లేకుండా పోతారన్నారు. మాకు వ్యవస్థ మీద గౌరవం ఉంది కాబట్టి పై అధికారులు చూపినట్లు చేస్తున్నాం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయాలపై చర్యలు తీసుకోకపోతే ప్రైవేట్ కేసులు పెడుతాం..చిల్లకూరు లో రామచంద్రా రెడ్డిని ఏ విధంగా కొట్టారో అందరికీ తెలుసు.. డిఎస్పీ తప్పుడు కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదు. డిఎస్పీని బదిలీ చేయాలి. చిల్లకూరు ఎస్ ఐ అంజి రెడ్డిని సస్పెండ్ చేయాలి. చింతవరంలో జరిగిన అభివృద్ధి అంతా తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబు నాయుడు చలవతోనే అని గుర్తుపెట్టుకోవాలన్నారు. వెంటనే డీఎస్పీ ని బదిలీ చేయాలి, ఎస్ఐ ని సస్పెండ్ చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, వెంకటేశ్వర రెడ్డి, బిల్లు చెంచురామయ్య,రవీంద్ర రెడ్డి, నరసింహులు, జనార్ధన్ రెడ్డి, పెంచలయ్య, రమణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో సజ్జల సన్నాయి నొక్కులు

**- జూన్ 4వ తేదిన ఎన్డీయే కూటమి ఏర్పాటు తథ్యం**

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం): ఓటమి భయంతో వైసీపీ నాయకులు ఏం మాట్లాడుతున్నారో... ఏం చేస్తున్నారో అర్థం కాకుండా ఉందని, సకాల శాఖ మంత్రి నుంచి రాజకీయ నేతగా అవతారమెత్తిన సజ్జల... మీడియా ముందు సన్నాయి నొక్కులు నొక్కుతూ ప్రతిపక్షాలను ఆడిపోసుకుంటున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ వ్యాఖ్యానించారు. చంద్రబాబును విమర్శించే అర్హత సజ్జలకు లేదని, ఎన్నికల వేళ నమోదైన పోలింగ్ శాతం చూసి వైసీపీ నాయకుల కళ్లు బైర్లు కమ్ముకున్నాయని అన్నారు. జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు దేశవిదేశాల్లోని వారంతా ఏపీకి వచ్చి ఓటు వేశారని, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు వారు చూపించిన చొరవ మరవలేదని అన్నారు. ఎన్నికల అనంతరం కూడా వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇష్టానుసారంగా దాడులకు తెగబడుతూ రాష్ట్రంలో అరాచకం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయంలో అధికారులు సైతం ప్రేక్షకపాత్ర వహించడం దారుణమన్నారు. టీడీపీ వాళ్లే వైసీపీ కార్యకర్తలను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని వైసీపీ నేత సజ్జల చెప్పడం హాస్యాస్పదమని, ఇన్నాళ్లు వైసీపీకి కొమ్ముకాసిన అధికారులపై ఈసీ కన్నెర్ర చేస్తే వైసీపీ నాయకులు ఎందుకు పారిపోతున్నారని ప్రశ్నించారు. ఎన్నికల వేళ జరిగిన హింసకు వైసీపీ నేతలే కారణమని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించా లన్నారు. వైసీపీ గూండాలకు సైతం పోలీసులు వత్తాసు పలకడం దారుణమని, రాష్ట్రంలో ఎన్నికల కౌటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగాలంటే వైసీపీకి ఉడిగం చేస్తున్న మరికొంతమంది అధికారులపై చర్యలు తీసుకోవాలని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు. జూన్ 4వ తేదిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం కాయమని, ఇకనైనా ఐపీఎస్,ఐఏఎస్ అధికారులు సత్ప్రవర్తనతో మెలిగి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని పాతర్ల రమేష్ కోరారు.

# ఓటమి భయంతో వైసీపీ నాయకుల వెన్నులో వణుకు

**- జూన్ 4న వైసీపీ ఇంటికి పోవడం ఖాయం : ప్రత్తిపాటి పుల్లారావు**

చిలకలూరిపేట (చైతన్యరథం): రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు తర్వాత రాష్ట్రంలో అధికార వైసీపీ నాయకుల అందరి వెన్నులో వణుకు మొదలైందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. ముఖ్యనేతల పలాయనం నుంచి ఫైళ్ల మాయం చేసే ప్రయత్నాల వరకు అన్నింటిలో అది స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. తమకు ఎదురే లేదన్నట్లు పల్నాడులో ఎన్నికల హింసను ప్రేరేపించిన ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుల పరారీ దీనికి తాజా ఉదాహరణ అని అన్నారు. ఇప్పటి వరకు వైసీపీ ఓటమిపై అనుమానంతో ఉన్నవారందరికీ పిన్నెల్లి సోదరుల మాయం ఒక స్పష్టత ఇచ్చినట్లైందన్నారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ప్రత్తిపాటి పుల్లారావు... జూన్-4 ఫలితాల్లో వైసీపీ



ఘోర పరాభవం మూటగట్టుకోనుందని స్పష్టం చేశారు. గడిచిన అయిదేళ్ళు, మరీ ముఖ్యంగా ఎన్నికల సమయంలో తప్పు చేసిన వారు ఎక్కడున్నా జూన్-4 తర్వాత వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఒకవైపు చూస్తే ఓటమి ఖాయ మైన నైరాశ్యంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేదలకు ఇవ్వాల్సిన రూ. 14వేల కోట్లు జమ చేయ కుండా విదేశాలకు వెళ్లిపోతారు. ఆ డబ్బును కమీషన్ల కక్కుర్తికోసం కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందు కు దొడ్డిదారుల్లో బిల్లులు చెల్లించేస్తారు. మరోవైపు చూస్తే మీసాలు తిప్పి. బాంబులు వేసి, పోలీ సుల పైనే దాడులు చేసిన రౌడీ ఎమ్మెల్యేలు ఇప్పుడు గుట్టు చప్పుడు కాకుండా ఊరు దాటేస్తు న్నారు. ఈ నేపథ్యంలోనే మరికొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా కనిపించకుండా పోవచ్చని అనుమానం వ్యక్తం చేసిన ప్రత్తిపాటి ఇకపై పోలీసులు వైకాపా నేతలను ఒక కంట కనిపెడుతునే ఉండాలని సూచించారు. ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ పేరుతో అయిదేళ్ల అవినీతి, అరాచకాలకు సంబంధించిన ఫైళ్ల మాయం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ వేసిన ఎత్తును చివరి నిమిషంలో ఈసీ అడ్డుకోవడాన్ని స్వాగతిస్తున్నన్నారు. అదే సమయంలో జూన్-4 వరకు వైకాపా ప్రభుత్వం క్లియర్ చేసే ప్రతి ఫైల్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని ఈసీకి ఆయన విజ్ఞప్తి చేశారు. వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన పేదల ఖాతాల్లో జమ చేయాల్సిన వేలకోట్ల రూపాయలను జగన్‌రెడ్డి దారి మళ్లించి కమీషన్లు దండుకోకుండా నివారించాల్సిన బాధ్యత కూడా ఈసీపైనే ఉందన్నారు.

చైతన్యరథం

# జగన్ భక్త అధికారులారా...
# భారీ మూల్యం చెల్లించక తప్పదు

- అధికారుల ఉదాసీనత వల్లే ఎన్నికల వేళ హింసా రాజకీయాలు
- వైసీపీ మూకల వరస దాడులకు సహకరించిన ప్రతిఅధికారిపై వేటు వేయాలి
- జూన్ 4న వెలువడే ఫలితాలతో వైసీపీకి కోలుకోలేని దెబ్బతగలడం ఖాయం
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



**అమరావతి (చైతన్యరథం):** వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కళ్లల్లో ఆనందం చూడటం కోసం ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్న కొంతమంది అధికారుల రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. సార్వత్రిక ఎన్నికల వేళ, పోలింగ్ ముగిసిన అనంతరం కూడా రాష్ట్రంలో పలు ఘర్షణలు, అల్లర్లు చోటుచేసుకోవడానికి కొంతమంది అధికారుల ఉదాసీనతే కారణమన్నారు. ఓడిపోతున్నామని గ్రహించే రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ వైసీపీ వరుస దాడులకు పాల్పడిందని, ఈ దాడులకు సహకరిస్తున్న ప్రతి అధికారిపై చర్యలు తీసుకోవాలని మోహనకృష్ణ డిమాండ్ చేశారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నిబంధనలను అతిక్రమించిన ప్రతిఒక్కరిపై వేటు తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... ఎన్నికల్లో కనీసం తమకు డిపాజిట్లు కూడా దక్కే అవకాశం లేదనే భయంతో వైసీపీ నేతలు కలవరానికి గురవుతున్నారని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ మూకలు పేట్రేగిపోతూ దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. మే 13న జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 81.86 శాతం ఓటింగ్ నమోదు కాగా... 2019తో పోలిస్తే 2.09 శాతం పెరిగిందన్నారు. ఇంత పెద్దఎత్తున ఓటింగ్ పెరగడం ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు అద్దం పడుతోందని, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కూడా రికార్డు స్థాయిలో 4,44,218 నమోదు కావడం విశేషమన్నారు. జూన్ 4న వెలువడే ఫలితాలు వైసీపీకి కోలుకోలేని దెబ్బతగలడం ఖాయమని మోహనకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. 2019లో మోసపూరిత వాగ్దానాలిచ్చి, ఒక్క అవకాశమంటూ ప్రజలను బతిమాలి జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యారని, తర్వాత రాష్ట్రాన్ని ఆయన అన్నివిధాలుగా నాశనం చేశాడని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అందుకే ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓపిగ్గా టీడీపీకి ఓట్లు వేశారు. రాష్ట్రాన్ని జగన్ బారి నుంచి కాపాడుకునేందుకు లక్షల మంది సుదూర ప్రాంతాల నుంచి స్వస్థలాలకు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్‌ను తీర్చిదిద్దగల శక్తి సామర్థ్యాలు ఒక్క చంద్రబాబునాయుడుకే ఉన్నాయని, ఆయనకు ఉన్న సుదీర్ఘ పరిపాలన అనుభవంతో రాష్ట్రాన్ని బాగుచేస్తారని ప్రజలు విశ్వసించారని మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు.

# బలహీనవర్గాల పై దాడులు జరిగితే
# రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతాం

– వైసీపీ రౌడీ మూకల దాడుల్లో గాయపడిన టీడీపీ నాయకులు, కార్యకర్తలను పరామర్శించిన నూకసాని



**ఒంగోలు (చైతన్యరథం):** ఈ నెల 13వ తేదీ జరిగినటువంటి ఎన్నికల్లో దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలోని పోలింగ్ బూతుల వద్ద వైయస్సార్సీపి రౌడీమూక దాడుల్లో గాయపడ్డ టిడిపి నాయకులను, కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా.నూకసాని బాలాజీ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ.. బలహీనవర్గాల పై దాడులు జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతాం నూకసాని హెచ్చరించారు. బొట్లపాలెం గ్రామానికి చెందిన బడుగు బలహీన వర్గాలు వైసీపీ పార్టీకి ఓటు వేయలేదనే కక్షతో తెలుగుదేశం పార్టీకి చెందిన బీసీ వర్గాల పై దాడులు చేయడం జరిగిందని, పోలింగ్ బూత్ లోని ఏజెంట్ల కొట్టడం, మహిళలను అత్యంత నీచంగా తిట్టి తలలు పగలగొట్టడం, చెవులు కోయడం, ఓటు వేసే వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేయడం వంటి దుర్మార్గపు చర్యలకు వైసీపీ రౌడీ మూకలు పాల్పడ్డారన్నారు. ఈ దాడుల్లో తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు చాలామందికి తీవ్ర గాయాలు అయ్యాయి అని తెలిపారు.

తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఓటు వేస్తున్నారనే ఆక్రోశంతో వెనుకబడిన కులాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేసారని, ఆ దాడులని వైఎస్ఆర్సిపి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రోత్సహించారన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన బడుగు బలహీన వర్గాలపై ఇలాంటి దాడులు జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి ఇక్కడ నుంచే శ్రీకారం చుడతామని వైఎస్ఆర్సిపి నాయకులను హెచ్చరించారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని బాధితులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పార్టీ నాయకులకు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ దాడులను అడ్డుకోవాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారే తప్పా వెంటనే స్పందించి దాడులను అరికట్టే ప్రయత్నం చేయలేదు. దాడులు చేసిన వారిని శిక్షించాలని పోలీసులకు కంప్లైంట్ చేసిన ఇప్పటీ వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ దాడులు చేసిన వారిని చేయించిన వారిని వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని పోలీస్ ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, జిల్లా కమిటీ సభ్యులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, సంగా తిరుపతిరావు, సాగం కొండారెడ్డి, పల్లపునేని వెంకటస్వామి మేడగం వెంకటేశ్వరరెడ్డి స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భూమా అఖిలప్రియ బాడీగార్డ్ పై హత్యాయత్నం కేసులో ఇద్దరు ముద్దాయిల అరెస్టు..

- డీఎస్పీ షేక్ షర్ఫుద్దిన్ వెల్లడి



**ఆళ్లగడ్డ (చైతన్యరథం):** ఆళ్లగడ్డ పట్టణంలో ఇటీవల సంచలనం సృష్టించిన మాజీ మంత్రి అఖిలప్రియ అంగరక్షకుడు నిఖిల్ పై హత్యాయత్నం కేసులో శుక్రవారం సాయంత్రం ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఆళ్లగడ్డ డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈనెల 14వ తేదీ అర్ధరాత్రి ఆళ్లగడ్డ పట్టణంలోని టీబీ రోడ్డు భూమా అఖిలప్రియ ఇంటి దగ్గర నిలబడి ఉన్న గాలిపోతుల పెద్ద సుబ్బరాయుడు అలియాస్ నిఖిల్ పై జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తీవ్ర గాలింపులు చేపట్టడం జరిగిందన్నారు. శుక్రవారం తాము, సిఐ రమేష్ బాబు, ఎస్ఐలతో కలిసి సోదాలు నిర్వహిస్తుండగా పివిఎస్ఆర్ గోడౌన్ అనుమానాస్పదంగా సంచరి స్తున్న నూలి అశోక్ , రవి అనే ముద్దాయిలను అరెస్ట్ చేసి విచారించగా నిఖిల్ పై హత్యాయత్నం కేసు లో వారిని ముద్దాయిలుగా గుర్తించడం జరిగిందని డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్ పేర్కొన్నారు. ఈ కేసులో ఉపయోగించిన మారుతి ఎర్టిగా వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో మిగతా ముద్దాయిల కోసం కూడా విస్తృత గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్ తెలిపారు. మీడియా సమావేశంలో టౌన్ సిఐ రమేష్ బాబు, ఎస్సైలు షేక్ నగీనా, వెంకటరెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా !

- ఎన్డీఏ కూటమి ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్



**ఉదయగిరి (చైతన్యరథం):** నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని ఉదయగిరి నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థిగా సురేష్ తెలిపారు. ఎండను సైతం లెక్కచేయకా పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూ లైన్‌లో బార్లు తీరి ఎంతో సమయం వేచి ఉండి ఓటు వేసిన అక్క చెల్లెమ్మలకు, అన్నదమ్ములకు, అవ్వ,తాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉదయగిరి అభివృద్ధి చెందాలి అరాచక పాలన పోవాలి అనే ఒకే లక్ష్యంతో నా మీద నమ్మకం తో ఎన్డీఏ కూటమి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని విజయం వైపు అడుగులు వేసేలా ముందుకు నడిపించిన కూటమి నాయకులకు వారి మార్గద ర్శకంలో నడిచి విజయానికి చేరువ చేసిన కార్యకర్తలకు, అభిమానులకు, ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. మీ అందరి సహకారంతో ఉదయగిరి అభివృద్ధి కృషి చేస్తానని ఉదయగిరి అభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. మెట్ట ప్రాంత మయినా ఉదయగిరి నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని తెలిపారు.

## స్ట్రాంగ్ రూంను తెరిచిన సమయంలో సమాచారం ఇవ్వలేదు

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పూసపాటి విజయలక్ష్మి గజపతిరాజు మండిపాటు



**విజయనగరం (చైతన్యరథం):** తహసీల్దార్ కార్యాలయంలో గల పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూంను తెరిచిన సమయంలో సమాచారం ఎందుకు ఇవ్వలేదని తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు తహసీల్దార్‌ని ప్రశ్నించారు. కేవలం వైసీపీ నాయకుల సమక్షంలోనే ఓపెన్ చేయడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరుగు తున్నట్టు భావించ దం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే అల్లుడు కౌశిక్, వైసీపీ నాయకుడు మామిడి అప్పలనాయుడు స్ట్రాంగ్ రూమ్ లోపలి ఎలావెళ్లారని, వారిని ఎలా అనుమతించారని ప్రశ్నించారు. తహసీల్దార్ కార్యాలయంలో గల స్ట్రాంగ్ రూమ్ కిటికీలకు పెద్ద పెద్ద హోల్స్ ఉన్నాయని, డోర్ కూడా సరిగా లేదన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేయడానికి స్ట్రాంగ్ రూమ్‌ను వినియోగించారు.. కానీ వాటిని భద్రపరచడానికి మాత్రం వీక్ రూమ్ పెట్టారని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద కేవలం ఒకే పోలీస్, కానిస్టేబుల్ ఉన్నారు. ఈ విషయం అడిగిన తర్వాత మరొక పోలీస్ ను అప్పటికప్పుడే తీసుకువచ్చారని ఆమె అన్నారు. సిసి టివి ఫుటేజ్ అడిగితే ఇవ్వడానికి కూడా చాలా సమయం తీసుకున్నారని వాపోయారు.

## పార్టీ కార్యకర్తలు, నేతలతో ఆత్మీయ సమావేశం : కొలికపూడి



**తిరువూరు (చైతన్యరథం):** ఎ.కొండూరు మండలం రామచంద్రపురం గ్రామంలో తిరువూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్ విస్తృతంగా పర్యటించారు. మండల పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సాదరంగా స్వాగతించగా కొలికపూడి శ్రీనివాస్ వారందరిని పేరు పేరునా అప్యాయంగా పలకరిస్తూ వారితో మమేకమయ్యారు. ఈ సందర్భగా కొలికపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్నికల రోజున మీరు అందించిన సహకారం మరవలేనిది. ఎండను సైతం లెక్కచేయకుండా నాకోసం ఎంతో శ్రమించారు. మీరు నాపై చూపించిన ఆదరణకు రుణపడి ఉంటానని ఆయన అన్నారు. చంద్రబాబు అధికారంలోకి రావడం తధ్యమన్నారు. అధికారంలోకి రాగానే తిరువూరు నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రెండు నెలలు పాటు తన కోసం శ్రమించిన నాయకులు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి, తెలుగుదేశం నాయకులు స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విరాట్ కోహ్లీని కలిసిన పీవీ సింధు..



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని భారత బ్యాడ్మింటన్ స్టార్, తెలుగు తేజం పీవీ సింధు కలిసింది. ఆర్‌సీబీ టీమ్ బస చేసిన హోటల్‌కు వెళ్లిన సింధు.. విరాట్ కోహ్లీతో కలిసి సరదాగా ముచ్చటించింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

అయితే విరాట్ కోహ్లీని పీవీ సింధు కలవడానికి గల కారణం ఏంటా? అనేది తెలియరాలేదు. కానీ సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. త్వరలోనే పీవీ సింధు పెళ్లి పీటలు ఎక్కబోతుందని, కోహ్లీని ఆహ్వా నించేందుకే అక్కడకు వెళ్లిందని కొందరు అభిమానులు కామెంట్ చేస్తున్నారు.

మరికొందరు మాత్రం చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే కీలక మ్యాచ్‌లో సత్తా చాటాలని విరాట్ కోహ్లీకి విషెస్ చెప్పేందుకు వచ్చిందని ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు.

ఐపీఎల్ 2024 సీజన్‌లో ఆర్‌సీబీ ప్లే ఆఫ్స్ చేరాలంటే చెన్నై సూపర్ కింగ్స్‌తో శనివారం జరిగే మ్యాచ్‌లో తప్పక గెలవాలి. విజయం సాధించడమే కాకుండా రన్ రేట్ మెరుగుపరుచుకోవాలి. అప్పుడే సీఎస్‌కేను వెనక్కు నెట్టి ప్లే ఆఫ్స్ చేరుతోంది. సీఎస్‌కే 201 పరుగుల లక్ష్యాన్ని విధిస్తే 18.1 ఓవర్లలోనే ఛేధించాలి. ఆర్‌సీబీ ముందుగా బ్యాటింగ్ చేసి 200 పరుగులు చేస్తే 18 పరుగుల తేడాతో విజయం సాధించాలి.

అయితే ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంది. బెంగళూరు నగరంలో శనివారం వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇది ఆర్‌సీబీ అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది. ఎందుకంటే ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దు అయితే, ఇరు జట్లకు చెరో పాయింట్లు లభిస్తుంది.

అప్పుడు ఆర్‌సీబీ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. మరోవైపు సీఎస్కే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది. చిన్నస్వామి స్టేడియంలో అత్యుత్తమ సబ్-ఎయిర్ డ్రైనేజ్, ఏరేషన్ సిస్టమ్ ఉన్నాయి. దీంతో వరుణుడు కాస్త కరుణించినా మైదానాన్ని చకచక మ్యాచ్‌కు సిద్ధం చేయొచ్చు. అంతేగాక రాత్రి 11 గంటల వరకు గ్రౌండ్ సిద్ధమైనా అయిదు ఓవర్ల పాటు మ్యాచ్‌ను నిర్వహిస్తారు. దీంతో మ్యాచ్ ఫలితాన్ని తేల్చవచ్చు.

## కోహ్లీకి కలిసొచ్చే 'నంబర్ 18'.. ఆర్సీబీని ప్లేఆఫ్స్‌కు చేరుస్తుందా?

పరుగుల వీరుడు విరాట్ కోహ్లీకి.. నంబర్ '18'కు ప్రత్యేక అనుబంధం ఉంది. అతడి జెర్సీ నంబర్ ఇదే. ఇప్పటికే ఈ నంబర్ ఉన్న అనుబంధాన్ని ఎన్నోసార్లు విరాట్ పంచుకోగా.. ఈ ఐపీఎల్ ప్లేఆఫ్స్ సందర్భంగా మరోసారి ఈ నంబరు తెరపైకి వస్తోంది. దాని వెనకున్న ఆసక్తికర విషయాలేంటో తెలుసుకుందాం..

- ఐపీఎల్ ప్లేఆఫ్స్ నకు ఇప్పటికే మూడు జట్లు (కోల్‌కతా, రాజస్థాన్, హైదరాబాద్) చేరాయి. టాప్ 4లో నిలిచే నాలుగో జట్టుపైనే అందరి దృష్టి. అయితే.. ఆ అవకాశం రెండు జట్లకు మాత్రమే ఉంది. చెన్నై, బెంగళూరు మధ్య జరిగే చివరి లీగ్ మ్యాచ్ ఆ నాలుగో జట్టును తేల్చనుంది. ఈ మ్యాచ్ జరిగేది మే '18'న కావడం విశేషం.

- ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ గెలిచినా.. ప్లేఆఫ్స్ చేరడానికి చాలా సమీకరణాలు ఉన్నాయి. ఆర్సీబీ మొదట బ్యాటింగ్ చేస్తే '18' పరుగుల తేడాతో, రెండోసారి ఆడితే '18.1 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించాలి. అప్పుడే కోహ్లి జట్టు టాప్ 4లోకి చేరుతుంది.



- 2013 నుంచి ఐపీఎల్‌లో బెంగళూరు మే '18' నాడు ఆడిన వాటిల్లో ఇప్పటివరకూ ఒక్క మ్యాచ్ కూడా ఓడలేదు.

- ఇక మే 18నే విరాట్ అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. ఈ తేదీనే రెండు శతకాలు, ఒక అర్ధ శతకం బాదాడు.

- మే 18న ఆర్సీబీ నాలుగు మ్యాచ్లు ఆడగా.. అందులో రెండుసార్లు చెన్నైతో తలపడింది. ఈ రెండింటిలోనూ బెంగళూరే విజయం సాధించింది. ఈ రెండు మ్యాచ్‌లోనూ కోహ్లి రాణించడం విశేషం.

- మరోసారి మే 18నే తాజా మ్యాచ్ జరుగుతుండటం.. ఈ తేదీ ఆర్సీబీకి, కోహ్లికి కలిసి వస్తుండటంతో.. ఈసారి తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తుందో.. లేదో చూడాలి.

## రోహిత్, హార్దిక్‌పై వేటు తప్పదు: సెహ్వాగ్



ఐపీఎల్-2024లో ముంబై ఇండియన్స్ కథ భిన్నంగా సాగింది. ప్రత్యర్థి జట్లతో పోరు కంటే ఇంటి గొడవలతోనే సతమతమైంది. సీజన్ ప్రారంభానికి ముందు 'కెప్టెన్సీ మార్పు' నిర్ణయం జట్టుపై తీవ్ర ప్రతికూలత చూపించింది. రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య నేతృత్వంలో ముంబై జట్టులో రెండు గ్రూప్‌లు ఏర్పడ్డాయని వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ కథనాలకు సంబంధించి స్పష్టమైన ఆధారాలు లేనప్పటికీ, ముంబై ఇండియన్స్ ప్రదర్శన చూస్తే అవి వాస్తవమే అనిపించింది.

ఈ సీజన్‌లో నాలుగు విజయాలు సాధించిన ముంబై ఇండియన్స్ 8 పాయింట్లతో పట్టికలో అట్టడుగున నిలిచింది. ఇవాళ సొంతమైదానంలో వాంఖడే వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో తమ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో నెగ్గి సీజన్‌ను విజయంతో ముగించాలని ముంబై భావిస్తోం ది. అయితే ఐపీఎల్-2025 ముందు మెగా వేలం జరగనుంది.

ఈ సీజన్ అనంతరం ప్రతి జట్టు నలుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ముంబై ఇండియన్స్ మెగా వేలానికి ముందు నయా కెప్టెన్ హార్దిక్ పాండ్య, మాజీ సారథి రోహిత్ శర్మలను జట్టు నుంచి విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. దానికి గల కారణాలు వివరించాడు. సూర్యకుమార్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రాను ముంబై రిటైన్ చేసుకుం టుందని పేర్కొన్నాడు. సెహ్వాగ్ వ్యాఖ్యలతో మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కూడా ఏకీభవించాడు.

నాకో విషయం చెప్పండి. షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్ కలిసి నటిస్తే, ఆ సినిమా హిట్ అవుతుందని కచ్చితంగా చెప్పగలరా? అలా కుదరదు. అందులో వాళ్లు చక్కగా నటించాలి, అలాగే కథ బాగుండాలి. ముంబై ఇండియన్స్‌లోనూ అంతే. స్టార్ ఆటగాళ్లంతా కలిసి ఉన్నా, గొప్పగా ఆడితేనే విజయం సాధించవచ్చు. రోహిత్ శర్మ ఓ సెంచరీ సాధించాడు. కానీ ముంబై ఓటమిపాలైంది. ఆ మ్యాచ్‌లో మిగిలిన ఆటగాళ్లు ఏం ప్రదర్శన చేశారు?"

ఈ సీజన్ మొత్తం ఇషాన్ కిషన్ ఆడాడు. కానీ పవర్‌ప్లే ముగిసేలోపే వికెట్ కోల్పోతున్నాడు. ప్రస్తుతం ఇద్దరు మాత్రమే ముంబై ఇండియన్స్‌లో సత్తాచాటుతున్నారు. వాళ్లు జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్. రిటైన్ లిస్ట్‌లో వాళిద్దరూ టాప్‌లో ఉంటారు. మిగిలిన మూడు, నాలుగు స్థానాల్లో ఎవరు ఎంపిక అవుతారో చూడాలి" అని వీరూ అన్నాడు. సెహ్వాగ్ వ్యాఖ్యలపై మనోజ్ తివారీ స్పందిస్తూ.. బుమ్రా, సూర్యను మాత్రమే రిటైన్ చేసుకోవాలని, వారిద్దరిలో ఒకరిని కెప్టెన్‌గా నియమించాలని అన్నాడు.



## అటల్ సేతుపై రష్మిక ట్వీట్..

### - స్పందించిన మోదీ

వాణిజ్య రాజధాని ముంబయిలో నిర్మించిన దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెన 'ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్‌పై ఇటీవల రష్మిక ప్రయాణించారు. ఈ అటల్ సేతును కారులో నుంచి వీక్షిస్తూ.. దాని గురించి మాట్లాడుతోన్న వీడియోను ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. దీనిపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. ప్రజల జీవితాలను మెరుగుపరచడం, వారి జీవితాలను అనుసంధానం చేయడం కంటే మించిన సంతృప్తి ఏముంటుందని సంతోషం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ గౌరవార్థం ఎంటీహెచ్ఎల్‌కు 'అటల్ సేతుగా నామకరణం చేసిన సంగతి తెలిసిందే.

నవీ ముంబయి నుంచి ముంబయి, గోవా నుంచి ముంబయి, బెంగళూరు నుంచి ముంబయి.. ఇలా అన్ని ప్రయాణాలు అద్భుతమై మౌలికసదుపాయాల కారణంగా సులభతరమైనప్పుడు ఎంతో గర్వంగా ఉంటుంది. భారత్‌లో ఇది సాధ్యం కాదు అనే పరిస్థితి లేదు. గత పదేళ్ల కాలంలో దేశం గొప్ప ప్రగతి సాధించింది. ఈ వంతెన ఏడేళ్లలో పూర్తయిందని నాకు ఇటీవలే తెలిసింది. ఈ 20 కిలోమీటర్లు అద్భుతం. మొదట దీనిని చూసినప్పుడు నాకు మాటలు రాలేదు. ఈ యువభారతం అత్యంత వేగంగా, తెలివిగా దూసుకెళ్తోంది. ఇప్పుడు మనం అభివృద్ధికి ఓటు వేయాలి" అని జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ నటి వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఈ దృశ్యాలు నెట్టింట్లో వైరల్‌గా మారాయి.

'ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్'ను జనవరిలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన విషయం తెలిసిందే. దేశంలోనే పొడవైన వంతెన ఇది. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్‌గడ్‌లోని నహవా శేవాను కలుపుతూ 21,200కోట్ల వ్యయంతో 6 లేన్లుగా నిర్మించిన అటల్ సేతు మొత్తం పొడవు 21.8 కి.మీ.లు కాగా.. అందులో 16కి.మీ.లకు పైగా అరేబియా సముద్రంపైనే ఉండటం విశేషం.

## నేడు హీరోయిన్ పాత్రపై 'కల్కి' టీమ్ బిగ్ అప్డేట్..

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మైథాలజీ సైన్స్ ఫిక్షన్ మూవీ కల్కి2898 ఏ.డి. దీపికా పదుకునే, దిశా పటాని ఫిమేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న ఈ చిత్రంను జూన్ 27, 2024న వరల్డ్ వైడ్‌గా థియేటర్లలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది.



మేకర్స్ ఈ చిత్రంకి సంబందించిన ప్రమోషన్స్‌ను వేగవంతం చేయడం జరిగింది. ఇప్పటికే ప్రభాస్ యొక్క భైరవ గెటప్‌ను రిలీజ్ చేసి ప్రేక్షకుల్లో, అభిమానుల్లో అంచనాలు పెంచేశారు. భైరవ లవ్ అయిన బుజ్జి రోల్‌ను ఈ రోజు సాయంత్రం 5:00 గంటలకి రిలీజ్ చేయనున్నారు. స్క్రాచ్ ఎపిసోడ్ 4 పేరిట వీడియో రిలీజ్ కానుంది. వీరి ప్రమోషన్స్ చాలా డిఫెరెంట్‌గా ఉన్నాయి అని చెప్పాలి.

ఈ చిత్రంకి సంబందించిన మ్యూజిక్ రైట్స్‌ను ప్రముఖ మ్యూజిక్ లెబెల్ అయిన సరిగమ సొంతం చేసుకుంది. ఈ చిత్రం నుండి ఫస్ట్ సింగిల్ ఈ నెలాఖరులో రిలీజ్ కానుంది. కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## 'అరవింద సమేత'పై ఈషా రెబ్బా ఇంట్రెస్టింగ్ కామెంట్స్..



తెలుగు నటి ఈషా రెబ్బా నటించిన చివరి చిత్రం మామా మశీంద్ర బాక్సాఫీస్ వద్ద అంతగా రాణించలేదు. ఇటీవలి ఇంటర్వ్యూలో, ఈషా తన వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలోని వివిధ అంశాలను చర్చించింది. జూనియర్ ఎన్టీఆర్, పూజా హెగ్డేతో కలిసి అరవింద సమేతలో పనిచేసిన అనుభవం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి. అరవింద సమేతలో తన పాత్ర గురించి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.

దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తనకు కథ మొత్తం చెప్పారని, మహిళా ప్రధాన పాత్రల్లో తానూ ఒకరని హామీ ఇచ్చిన విషయాన్ని ఈషా వెల్లడించింది. నా సెలవులను తగ్గించమని నన్ను అడిగారు. త్రివిక్రమ్ నేను నటించిన ఒక పాటను చిత్రీకరించారు. నేను చిత్రం కోసం హార్లే డేవిడ్సన్ బైక్‌ను నడపడం కూడా నేర్చుకున్నాను. దురదృష్టవశాత్తు, నా సన్నివేశాలు చివరి వెర్షన్ నుండి కత్తిరించబడ్డాయి అని తెలిపింది. కనీసం సెకండ్ లీడ్ హీరోయిన్‌గా నన్ను చిత్రబృందం ఎనౌన్స్ చేసి ఉంటే చాలా సంతోషించేదాన్ని అని తెలిపింది.

చాలా మంది ఫోన్ చేసి, తన క్యారెక్టర్ తక్కువ స్క్రీన్ టైం ఉందని, పెద్దగా ఇంపాక్ట్ లేదని తెలిపిన విషయాలను వెల్లడిస్తూ తన నిరాశను వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలు నటి నిరుత్సాహానికి గురిచేశాయి. వృత్తిపరంగా, ఈషా రెబ్బా తెలుగు మరియు తమిళం రెండింటిలో రాబోయే రెండు ప్రాజెక్ట్‌లను కలిగి ఉంది. ఈ సినిమాలకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

## రేపు 'దేవర' ఫియర్ సాంగ్ ప్రోమో రిలీజ్!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ దేవర. అక్టోబర్ 10, 2024న వరల్డ్ వైడ్‌గా థియేటర్లలో రిలీజ్ కాబోతున్న ఈ పాన్ ఇండియా మూవీపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం నుండి ఫస్ట్ సింగిల్ రిలీజ్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. 19న ఫియర్ సాంగ్‌ను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సాంగ్‌కి సంబందించిన ప్రోమోను రిలీజ్ చేశారు.

ప్రోమో చాలా పవర్ ఫుల్‌గా సాగింది. పూర్తి సాంగ్ కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అనిరుద్ రవి చందర్ ఈ సాంగ్‌ను వేరే లెవెల్‌లో కంపోజ్ చేసినట్లు తెలుస్తుంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సైఫ్ అలీఖాన్ విలన్ పాత్రలో నటిస్తున్నారు.

# మాకు 'హ్యాట్రిక్' ఖాయం: మోదీ ధీమా

బారాబంకీ : రాయబరేలి ప్రజలు ప్రధానిని ఎన్నుకుంటారంటూ కాంగ్రెస్ నేత ఒకరు చెప్పడాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం 'హ్యాట్రిక్' సాధించి తీరుతుందని అన్నారు. 'ఇండియా' కూటమి నేతలు ఒక్కొక్కరే జారుకుంటున్నారని అన్నారు.

**అఖిలేష్‌పై చురకలు..**

"సమాజ్‌వాదీ పార్టీ రాజకుమారుడు (అఖిలేష్ యాదవ్) ఒక కొత్త ఆంటీ (మమతా బెనర్జీ) గొడుగు కింద చేరారు. ఆ కొత్త ఆంటీ పశ్చిమబెంగాల్‌లో ఉంది. మీకు బయట నుంచి మద్దతు ఇస్తామని ఆ కొత్త ఆంటీ ఇండియా కూటమికి చెబుతోంది" అని మోదీ వ్యాఖ్యానించారు. దేశాన్ని మెరుగుపరచేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఒకవైపు, దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఇండియా కూటమి ఒకవైపు ఉందని, ఎన్నికలు నడుస్తున్న కొద్దీ ఇండియా కూటమి నేతలు ఒక్కొక్కరే కూటమి నుంచి జారిపోతున్నారని చెప్పారు.

**రామమందిరంపై బుల్డోజరా..?**

కేంద్రంలో రాబోయే కొత్త ప్రభుత్వంలో పేదలు, యువకులు, మహిళలు, రైతుల కోసం ఎన్నో పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకోనున్నామని మోదీ చెప్పారు. జాతీయ ప్రయోజనాలకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే అంకితమైందని చెప్పారు. ఇండియా కూటమి నేతలు ప్రధానులవుతామంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తాను 'హ్యాట్రిక్' కొట్టేందుకు, సమాజంలోని అన్నివర్గాల కోసం పనిచేసేందుకు



సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 500 ఏళ్ల తర్వాత రామాలయం కల సాకారమైందంటే దానికి ప్రజల ఓటు బలమే అందుకు కారణమని అన్నారు. రామమందిరంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తోసిరాజనేందుకు, మందిరంపై బుల్‌డోజర్ నడిపేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్టు తమకు తెలిసిందని, న్యాయబద్ధంగా బుల్డోజర్ నడిపించడం ఎలాగో యోగి ఆదిత్యనాథ్ నుంచి వాళ్లు (కాంగ్రెస్) తెలుసుకోవాలని సూచించారు. ఇండియా బ్లాక్‌కు ప్రజలు ఓటు వేసి అధికారం ఇస్తే, ఎస్సీ, ఎస్టీ, ఆదివాదీ, ఓబీసీల రిజర్వేషన్లను లాక్కొని తమ ఓటర్లకు ఇవ్వడం ద్వారా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందని హెచ్చరించారు. ప్రధానమంత్రి యూపీలోని ఫతేపూర్, హమీర్‌పూర్‌లోనూ శనివారంనాడు బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు.

**ఆ ఇద్దరి ఫారెన్ ట్రిప్‌కు టిక్కెట్లు బుక్కయ్యాయి.. మోదీ పంచ్**

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్‌లో శుక్రవారం వరుస ప్రచారసభల్లో పాల్గొంటున్నారు. తన ప్రసంగాల్లో రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ కూటమిపై పంచ్‌లు గుప్పిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆ ఇద్దరూ విదేశాలకు వెళ్లేందుకు టిక్కెట్లు బుక్ చేసుకున్నట్టు తనకు తెలిసిందని ఫతేపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని చెప్పారు.

కాంగ్రెస్, సమాజ్‌వాదీ కలలు చెల్లాచెదురు కావడంతో 'బ్లేమ్ గేమ్' మొదలుకానుంది. జూన్ 4 తర్వాత ఏం చేయాలనే ప్లానింగ్‌లో వాళ్లు ఉన్నారు. విదేశాలకు వెళ్లేందుకు ఇద్దరూ టక్కెట్లు బుక్ చేసుకున్నట్టు నాతో ఎవరో చెప్పారు" అని మోదీ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ఉనికే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొత్తం ఒక కుటుంబ గౌరవాన్ని కాపాడే ప్రయత్నంలో ఉందని, కాంగ్రెస్, ఎస్పీ రెండూ కుటుంబ పాలనకు, అవినీతికి అలవాటు పడిన పార్టీలని, ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు నేరస్థులు, మాఫియాలను ప్రోత్సహించడం, టెర్రరిస్టులపై సానుభూతి కనబరచడం సహా ఏమి చేయడానికైనా వెనుకాడవని మోదీ విమర్శలు గుప్పించారు.

## నిందితుల జాబితాలో తొలిసారి పార్టీ పేరు..

**- మద్యం పాలసీ కేసులో ఆప్‌ను చేర్చిన ఈడీ**



న్యూఢిల్లీ: మద్యం పాలసీ కేసుపై దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం సుప్రీంకోర్టులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసింది. నిందితుల జాబితాలో తొలిసారి ఒక పార్టీ పేరును ప్రస్తావించింది. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తోపాటు ఆయనకు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ను నిందితులుగా పేర్కొంది.

కాగా, కేజ్రీవాల్ సెవెన్ స్టార్ హోటల్‌లో బస చేసినట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఈడీ తెలిపింది. ఈ కేసులోని నిందితుడు బిల్లులు కొంతవరకు చెల్లించినట్లు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు సుప్రీంకోర్టుకు తెలిపారు. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. మరోవైపు ఈ కేసులో నేరారోపణలకు సంబంధించి అరవింద్ కేజ్రీవాల్, హవాలా ఆపరేటర్ల మధ్య చాటింగ్‌లను గుర్తించినట్లు సుప్రీంకోర్టుకు ఈడీ తెలిపింది. కేజ్రీవాల్ తన డివైజ్‌ల పాస్‌వర్డులు ఇచ్చేందుకు నిరాకరించారని చెప్పింది. అయితే హవాలా ఆపరేటర్ల డివైజ్‌ల ద్వారా ఆ చాటింగ్‌ల సమాచారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ పేర్కొంది.

## కేజ్రీవాల్ క్షమాపణలు చెప్పాలి.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డిమాండ్



ఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతీమాలీవాల్‌పై దాడి జరిగిన నేపథ్యంలో.. సీఎం అరవింద్ కేజ్రీవాల్ సైలెంట్‌గా ఉండటం తనను ఆశ్చర్యానికి గురి చేస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. మహిళా కమిషన్‌కి ఛైర్మన్‌గా ఉన్న వ్యక్తికి ఇలాంటి పరిస్థితి రావడానికి ఆప్ కారణమని.. ఈ విషయంలో ఆ పార్టీ నేతలు సిగ్గు పడాలని ఘాటు విమర్శలు చేశారు.

'కేజ్రీవాల్ నివాసంలోనే పార్టీ ఎంపీపై దాడి జరిగితే సీఎం స్పందించకపోవడం షాక్‌కు గురిచేస్తోంది. ఈ ఘటనపై కేజ్రీవాల్ క్షమాపణ చెప్పాలి. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఆయన వెంట నిందితుడు ఉన్నాడని నాకు తెలిసింది. ఆమెకు దాడికి పాల్పడటం సిగ్గు చేటు. ఫిర్యాదు చేయడానికి ఇన్ని రోజుల సమయం పట్టిందంటే ఆమెపై ఎవరో ఒత్తిడి తెస్తున్నారని అర్థం అవుతోంది " అని నిర్మలా అనుమానం వ్యక్తం చేశారు.

**బాధితురాలికి గాయాలు..**

కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ తనపై చేసిన దాడిని ఆ పార్టీ ఎంపీ స్వాతీమలీవాల్‌ను శుక్రవారం తీస్ హజరీ కోర్టులో వివరించారు. ఆమె ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కోర్టులో సెక్షన్ 164 కింద మేజిస్ట్రేట్ రికార్డు చేశారు. తనపై దాడి చేసిన బిభవ్ కుమార్‌పై మలివాల్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ నివాసంలో తనపై బిభవ్ కుమార్ జరిపిన దాడిని ఎక్స్ వేదికగా స్వాతి మలివాల్ వివరించారు. అయితే ఈ దాడి ఘటన తర్వాత ఎక్స్ వేదికగా ఆమె స్పందించడం ఇదే తొలిసారి. అలాగే ఈ దాడి జరిగిన మూడు రోజులకు పోలీస్ స్టేషన్‌లో బిభవ్ కుమార్‌పై ఆమె ఫిర్యాదు చేశారు.

## దాడి ఘటనపై తొలిసారిగా స్పందించిన స్వాతి మాలీవాల్



ఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలీవాల్ పై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడికి పాల్పడిన ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఆమె నుంచి ఫిర్యాదు తీసుకున్న పోలీసులు బిభవ్‌ను నిందితుడిగా పేర్కొంటూ కేసు నమోదు చేశారు. వాంగ్మూలంలో స్వాతి సంచలన ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. అతడు తనపై విచక్షణా రహితంగా భౌతిక దాడికి పాల్పడ్డాడని, సున్నితమైన శరీర భాగాలపై పలుమార్లు కొట్టాడని ఆప్ ఎంపీ ఆరోపించినట్లు పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో తెలిపారు. ఢిల్లీ పోలీసు బృందం గురువారం మాలీవాల్ ఇంటికి వెళ్లి ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసుకుంది. ఈ సందర్భంగా దాడి ఘటనను ఎంపీ పోలీసులకు వివరించారు. "సీఎం నివాసంలో కూర్చున్న నా వద్దకు బిభవ్ వచ్చి దాడికి దిగాడు. 7–8 సార్లు చెంపపై కొట్టాడు. ఛాతి, కడుపుపై కాలితో తన్నాడు. ఏం జరుగుతుందో అర్థం కాక నేను షాక్‌కు గురయ్యా. సాయం కోసం అరిచా. నన్ను నేను రక్షించుకునేందుకు అతడిని నా కాళ్లతో బలంగా తోసేశా. పరిగెడుతుంటే నా చొక్క పట్టుకుని వెనక్కి లాగాడు. సున్నితమైన శరీర భాగాలపై పలుమార్లు కొట్టాడు. పొత్తి కడుపులో విపరీతమైన నొప్పితో నడవలేకపోయా. ఎలాగో తన నుంచి తప్పించుకుని బయటకు వచ్చి పోలీసులకు ఫోన్ చేశా" అని స్వాతి వెల్లడించినట్లు పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు.

**స్వాతి ముఖంపై గాయాలు...**

దాడి ఆరోపణల నేపథ్యంలో ఆప్ ఎంపీకి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె ముఖంపై అంతర్గత గాయాలైనట్లు ఈ పరీక్షలో తేలిందని వైద్య వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 18న కేజ్రీవాల్ నివాసంలోనే ఈ ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. దీన్ని ఆప్ కూడా ధ్రువీకరించి, బిభవ్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపింది. దీనిపై స్వాతి గురువారం తొలిసారిగా స్పందించారు. తనకు జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని అన్నారు. ఈ విషయాన్ని రాజకీయం చేయొద్దని భాజపాకు విజ్ఞప్తి చేశారు.

**ఆప్‌లో ఇలాంటి దాడులు సాధారణమే...**

స్వాతి మాలీవాల్‌పై దాడి నేపథ్యంలో ఆప్ మాజీ నాయకురాలు షాజియా ఇల్మి సంచలన ఆరోపణలు చేశారు. గతంలో తనకూ ఇలాంటి అనుభవాలు ఎదురైనట్లు చెప్పారు. ఆ పార్టీలో కొట్టడం సర్వసాధారణమని అన్నారు."స్వాతిపై దాడి జరిగింది. కేజ్రీవాల్ చెప్పింది చేయడమే బిభవ్ పని. ఆ వ్యక్తి దురుసు ప్రవర్తనను నేనూ సహించాల్సి వచ్చింది. అక్కడ కొట్టడం మామూలే.

ప్రశాంత్ కుమార్, యోగేంద్ర యాదవ్ లాంటి వాళ్లను బౌన్సర్లలతో గెంటేశారు. ఈ సారి హద్దులు దాటారు. పీఏతో ఓ మహిళను కొట్టించడం తగినదేనా? ఇంత జరిగాక కేజ్రీవాల్ సీఎం పదవిలో కొనసాగడం సరికాదు. ఘటనకు బాధ్యత వహిస్తూ క్షమాపణలు చెప్పి పదవికి రాజీనామా చేయాలి" అని ఆమె డిమాండ్ చేశారు.

## బెంగళూరులో హై అలర్ట్ ప్రకటించిన అధికారులు



బెంగళూరు : కర్ణాటక రాజధాని బెంగళూరుమహానగరంలో డెంగ్యూ వైరస్ విజృంభిస్తోంది. డెంగ్యూ కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. మే 1వ తేదీ నుంచి 13వ తేదీ వరకు బెంగళూరు నగరంలో ఏకంగా 172 డెంగ్యూ కేసులు బయటపడ్డాయి. దీంతో నగరంలో హై అలర్ట్ ప్రకటించారు. ఈ మేరకు బృహత్ బెంగళూరు మహానగర పాలిక సంస్థ కమిషనర్ వికాస్ కిషోర్ వెల్లడించారు. డెంగ్యూ వైరస్ విస్తరించకుండా నివారణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఈ డెంగ్యూ వైరస్ బెంగళూరు నగరంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా విజృంభిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి 1వ తేదీ నుంచి ఇప్పటి వరకూ ఏకంగా 2,877 డెంగ్యూ కేసులు నమోదైనట్లు చెప్పారు. గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య అధికంగా ఉందన్నారు. గతేదాది ఇదే సమయంలో 1,725 డెంగ్యూ కేసులు నమోదైనట్లు వివరించారు. మరోవైపు వైరస్ వ్యాప్తి కట్టడికి కర్ణాటక ఆరోగ్య విభాగం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

నగరంలో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయాయని.. దీని కారణంగా వైరస్ వ్యాప్తి అధికంగా ఉందన్నారు. మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వైరస్ వ్యాప్తి కట్టడిపై నగర ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు 'వర్షం పడిన తర్వాత నీరు నిలవడంతో దోమలు వృద్ధి చెందుతాయి. దోమల కారణంగా వైరస్ వ్యాప్తి చెందుతుంది. దీంతో నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి.. ఆయా ప్రాంతాల్లో వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాం. రసాయనాలు పిచికారీ చేయించాం' అని వికాస్ కిషోర్ తెలిపారు.

# భారత్‌కు పాఠాలు చెప్పొద్దు..

## - కూర్చొని మాట్లాడుకుంటేనే మేలన్న భారత్-అమెరికన్ చట్టసభ్యులు



మానవ హక్కులపై భారత్‌కు పాఠాలు చెప్పడం ఏమాత్రం పనిచేయబోదని ఇండియన్ అమెరికన్ చట్టసభ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఇరు దేశాలు సుహృద్భావ వాతావరణంలో చర్చించుకోవడం మేలని సూచించారు. ఇతర దేశాలకు హితవు చెప్పేముందు అమెరికా వ్యవస్థలోని లోపాలనూ గమనించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 'దేశీ డిసైడ్స్' పేరిట నిర్వహించిన సదస్సులో వారు ఈ వ్యాఖ్యలు చేశారు.

'భారత్ వందల ఏళ్ల పాటు విదేశీ పాలనలో ఉంది. అలాంటి వారికి మానవ హక్కుల గురించి చెప్పడం హితబోధ చేసినట్లవుతుంది. వందల సంవత్సరాలుగా వలసవాద శక్తులు ఉపన్యాసాలు ఇస్తున్నాయని వారు (భారత్) స్పష్టంగా చెబుతున్నారు. అలాంటప్పుడు మన మాటలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వవు. ఇరు దేశాల్లోని లోపాలను గుర్తించి.. వాటిని కలిసికట్టుగా ఎలా పరిష్కరించుకోవాలి? తద్వారా ప్రజాస్వామ్యాన్ని, మానవ హక్కులను ఎలా కాపాడుకోవాలి? అనే ధోరణిలో చర్చించుకుంటే మేలు" అని కాంగ్రెస్ సభ్యుడు రో ఖన్నా అన్నారు.

ప్రజాస్వామ్యంలో పత్రికాస్వేచ్ఛ, బలమైన ప్రతిపక్షం ఉండాలని మరో భారత సంతతి చట్టసభ సభ్యుడు అమీ బేరా తెలిపారు. మరోవైపు అమెరికా వ్యవస్థలోని పరిమితులనూ లేవనెత్తాల్సిన అవసరం ఉందని మరో సభ్యురాలు ప్రమీలా జయపాల్ అభిప్రాయపడ్డారు. అప్పుడే ఇతర దేశాల్లోని లోపాల గురించీ మాట్లాడొచ్చని అన్నారు. ఈ క్రమంలో అగ్రరాజ్య ప్రయోజనాలనూ దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అమెరికాకు భారత్ కీలక భాగస్వామి అని గుర్తుచేశారు. ప్రాంతీయ అవసరాలతో పాటు ఇతర అంశాల్లో భారత్ అవసరం ఉందని నొక్కి చెప్పారు.

ఇండియా-యూఎస్ మైత్రి మరింత బలపడాల్సిన అవసరం ఉందని మరో సభ్యుడు దానేదార్ తెలిపారు. రష్యాను విడిచిపెట్టి భారత్ పూర్తిగా అమెరికాతో బంధాన్ని బలపర్చుకోవాలని హితవు పలికారు. భారత్ ఇప్పుడు గొప్ప ఆర్థిక శక్తి అనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చైనాకు చెక్ పెట్టేందుకు భారత్ ఒక్కటే పరిష్కారమని అభిప్రాయపడ్డారు.

## భారత్‌లో వ్యాపారవేత్తలను గౌరవిస్తుంటే..

# మనం మాత్రం 'దొంగలు' అంటున్నాం: పాక్ మంత్రి



భారత్‌పై పాకిస్థాన్ నేతల నుంచి ప్రశంసలు రావడం ఇటీవల క్రమంగా పెరుగుతోంది. భారత్ చంద్రుడిపై అడుగు పెడుతుంటే.. మన బిడ్డలు అడుక్కుంటున్నారని పాక్ పార్లమెంటు సభ్యులు ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇది జరిగిన మరుసటిరోజే పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి మొహ్సిన్‌నఖ్వీ కూడా భారత్ తీరును కొనియాడారు. తమ దేశంలో వ్యాపారవేత్తలను దొంగలుగా చిత్రీకరిస్తుంటే... భారత్ మాత్రం అక్కడి వ్యాపారులకు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఆ దేశ ప్రగతికి ఇదో కారణమంటూ ప్రశంసలు కురిపించారు.

భారత్‌లో వ్యాపారవేత్తలకు గౌరవం ఉంటుంది. ప్రభుత్వం వారికి మద్దతుగా నిలుస్తుండటం ఆ దేశ పురోగతికి ఓ కారణం. కానీ, పాకిస్థాన్‌లో మాత్రం ఓ వ్యాపారవేత్త ఎదుగుతుంటే.. వారిని దొంగ అని ముద్ర వేస్తారు. ఓ వ్యాపారవేత్తగా.. నా డబ్బును నాకు నచ్చినచోట పెట్టుబడి పెడతా. నా భార్యకూ లండన్లో ఆస్తులున్నాయి. అక్కడ వాటికి పన్నులు కూడా చెల్లించాం. విదేశాల్లో పెట్టుబడి పెట్టడంలో తప్పు లేదు. అక్రమంగా సంపాదించే ఆస్తులపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ చేపట్టవచ్చు' అని అన్నారు. పాక్‌కు చెందిన పలు మీడియా సంస్థలకూ దుబాయ్ ఆస్తులు ఉన్నాయన్నారు.

ప్రపంచ దేశాలకు చెందిన వేలాది మంది దుబాయ్ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టినట్లు 'దుబాయ్ లీక్స్' పేరుతో విడుదలైన ఓ నివేదిక పేర్కొంది. పాకిస్థాన్‌కు చెందిన 17 వేల మందికి భారీ సంఖ్యలో ఆస్తులు ఉన్నట్లు గుర్తించింది. వీటి విలువ దాదాపు రూ.90 వేల కోట్లకు పైనే ఉంటుందని లెక్క కట్టింది. పాక్ మంత్రి నఖ్వీ భార్య పేరు మీద విలువైన ఆస్తులు ఉన్నట్లు అందులో పేర్కొంది.

పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ పిల్లలు.. బిలావల్ భుట్టో జర్దారీ, భఖ్తవర్ భుట్టో, ఆసీఫా భుట్టో ఉన్నారు. వీరితోపాటు మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ తనయుడు హుస్సేన్ నవాజ్, ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ కమర్ జావేద్ బజ్వా తనయుడు కాద్ సిద్ధిఖీ బజ్వా, సెనెటర్ ఫైజల్ వావ్డా, సింధ్ సమాచార మంత్రి షర్జీల్ మేనన్ తోపాటు అనేకమంది రిటైర్డ్ ఆర్మీ అధికారుల పేర్లు ఈ జాబితాలో ఉన్నాయి. ఇలా పాక్ ప్రముఖుల పేర్లు ఉండడంతో సోషల్ మీడియాలో విమర్శలు మొదలయ్యాయి. వీళ్లంతా వేరే దేశాల్లో డబ్బులు దాచుకుంటుంటే.. విదేశాల నుంచి పాకిస్థాన్‌కు పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నిస్తున్నారు.

## వీసా లేకుండా పర్యటించే ప్రయాణికుల కోసం..

# త్వరలో భారత్-రష్యా చర్చలు



స్థానికంగా పర్యటకాన్ని మరింత వృద్ధి చేసుకునేందుకు వీసా లేకుండానే విదేశీయులను పలు దేశాలు అనుమతిస్తున్నాయి. ఈ క్రమంలో వీసారహిత పర్యటనలను అనుమతించే విషయాన్ని చర్చించేందుకు భారత్, రష్యాలు సిద్ధమవుతున్నాయి. ఇందుకు సంబంధించి ద్వైపాక్షిక ఒప్పందాల సాధ్యాసాధ్యాలపై జూన్లో తొలివిడత చర్చలు జరగనున్నాయి. ఈ ఏడాది చివరికి ఇరుదేశాల మధ్య ఒప్పందాలు ఖరారయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

'వీసారహిత పర్యటన అనుమతుల్లో అంతర్గత సమన్వయం కోసం భారత బృందంతో సంప్రదింపులు జరుపుతున్నాం. అవి తుది దశలో ఉన్నాయి. ప్రతిపాదిత ఒప్పందంపై త్వరలోనే చర్చిస్తాం. జూన్లోనే తొలిదశ చర్చలు నిర్వహిస్తాం. ఏడాది చివరికి ఒప్పందం ఖరారయ్యే అవకాశం ఉంది' అని రష్యా ఆర్థికాభివృద్ధి మంత్రిత్వశాఖకు చెందిన నికితా కొండ్రాత్యేవ్ పేర్కొన్నారు.

విదేశీ పర్యటకులను ఆకర్షించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్న రష్యా.. ఇటు భారత్‌తో తోనూ వీసా రహిత బృంద ప్రవేశాలను అనుమతించాలనే ఉద్దేశాన్ని ఇటీవల వ్యక్తంచేసింది. ఇరు దేశాల పర్యటక, ఆర్థిక ప్రణాళికల్లో భాగంగా దీన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే చైనా, ఇరాన్ దేశాలతో ఈతరహా ఒప్పందాలు చేసుకున్న పుతిన్ ప్రభుత్వం.. గతేడాదినుంచే అమలుచేస్తోన్న సంగతి తెలిసిందే.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం..

## - ముగ్గురు భారతీయులు మృతి..



అమెరికాలో రోడ్డు ప్రమాదాలు బెంబేలెత్తుతున్నాయి. ఈ తరహా ప్రమాదాల బారినపడి చాలామంది చనిపోతున్నారు కూడా. ముఖ్యంగా భారతీయులు అందులోని తెలుగువారూ ఉన్నారు.

తాజాగా జార్జియాలోని ఆల్ఫారెట్టా ప్రాంతంలో జరిగిన కారు ప్రమాదంలో ముగ్గురు భారతీయులు మృతి చెందారు. వారిలో ఓ తెలుగు అమ్మాయి కూడా ఉంది. మృతులు ఆర్యన్‌జోషి, శ్రియా అవసరాల, అన్వీశర్మగా గుర్తించారు. మరో ఇద్దరు గాయాలతో బయటపడ్డారు.

వివరాల్లోకి వెళ్తే.. ఐదుగురు విద్యార్థులు ఆర్యన్, శ్రియ, అన్వీశర్మ, రిత్వాక్, లియాకత్‌లు కారులో బయటకు వెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో ఆల్ఫారెట్టా ప్రాంతానికి దగ్గరగా వచ్చారు. మాక్స్‌వెల్ రోడ్డు సమీపంలోకి రాగానే విద్యార్థులు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పింది. పల్టీలు కొట్టి పక్కనేవున్న చెట్టును బలంగా ఢీ కొట్టింది. స్పాట్‌లో ముగ్గురు మృతి చెందారు. వారిలో ఆర్యన్ జోషి, శ్రియ అవసరాల, అన్వీశర్మ ఉన్నారు. హైస్కూల్‌లో సీనియర్ అయిన ఆర్యన్ జోషి, త్వరలో గ్రాడ్యుయేషన్‌లోకి అడుగు పెట్టబోతున్నాడు. ఘటన విషయం స్కూల్ ప్రిన్సిపల్ ఆర్యన్‌జోషి పేరెంట్స్‌కు సమాచారం ఇచ్చారు. తెలుగు అమ్మాయి శ్రీయ అవసరాలతో పాటు అన్వీశర్మ జార్జియా యూనివర్సిటీలో ఇద్దరు మొదటి సంవత్సరం పూర్తి చేశారు. మరో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. వెంటనే వారిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారు కోలుకుంటున్నారు. గాయపడినవారిలో కారు డ్రైవ్ చేస్తున్న రిత్వాక్ సోమేపల్లి జార్జియా యూనివర్సిటీలో విద్యార్థి, మరొకరు మహమ్మద్ లియాకత్ ఆల్ఫారెట్టా హైస్కూల్‌లో సీనియర్ విద్యార్థి.

ఘటన విషయం తెలియగానే తోటి స్టూడెంట్స్ షాకయ్యారు. వాళ్లతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుని బాధపడ్డారు. ఈ ఘటనపై జార్జియా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ఓ అంచనాకు వచ్చారు.

# బ్రిటన్ ప్రధాని కంటే భార్య సంపాదనే ఎక్కువ



బ్రిటన్ ప్రధాని రిషి సునాక్- అక్షతామూర్తి దంపతులు 2024 సండే టైమ్ రిచ్ లిస్ట్ ర్యాంకింగ్స్‌లో మరింత పైకి ఎగబాకారు. ఇన్ఫోసిస్‌లో షేర్ల కారణంగా వీరి ఆదాయం భారీగా పెరిగింది. గత ఏడాది 651 మిలియన్ల పౌండ్ల సంపదతో 275వ స్థానంలో నిలిచిన రిషి సునాక్- అక్షతామూర్తి జంట, ఈ ఏడాది 245వ స్థానాన్ని దక్కించుకుంది. దీంతో వీరు బ్రిటన్ చరిత్రలో అత్యంత సంపన్న ప్రధాన మంత్రి దంపతులుగా నిలిచారు.

ఫిబ్రవరిలో వచ్చిన ఓ ఆర్థిక నివేదిక ప్రకారం అక్షతామూర్తి సంపాదన ఆమె భర్త రిషి సునాక్ కంటే ఎక్కువ. రిషి సునాక్ 2022-23లో 2.2 మిలియన్ల పౌండ్లు సంపాదిస్తే, గత ఏడాది అక్షతా మూర్తి 13 మిలియన్ పౌండ్లను ఆర్జించారు. బ్రిటన్ దంపతుల అత్యంత విలువైన ఆస్తి ఇన్ఫోసిస్‌లో అక్షతామూర్తికి ఉన్న వాటా. ఆమె తండ్రి నారాయణమూర్తి స్థాపించిన ఈ కంపెనీలో ఉన్న షేర్ల వల్ల అక్షతా మూర్తికి అత్యధిక సంపాదన సమకూరుతోంది.

గత ఏడాది ఇన్ఫోసిస్ షేర్ల విలువ 108.8 మిలియన్ పౌండ్ల నుంచి దాదాపు 590 మిలియన్ పౌండ్లకు పెరిగింది. ఆ సమయంలో అక్షత 13 మిలియన్ల పౌండ్ల డివిడెండ్‌లను అందుకున్నారని సండే టైమ్ రిచ్ లిస్ట్ తాజా వార్షిక నివేదిక వెల్లడించింది. ఇప్పటివరకు ఒక ఏడాదిలో ఆమె అందుకున్న అత్యధిక పారితోషకం ఇదే. అక్షతామూర్తి ఈ ఏడాది మరో 10.5 మిలియన్ పౌండ్లను అందుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.

బ్రిటన్‌లోని అత్యంత సంపన్న కుటుంబాల్లో హిందూజ కుటుంబం ఒకటి. ఈ ఏడాది ప్రచురించిన సండే టైమ్ రిచ్ లిస్ట్‌లో హిందూజ కుటుంబం మరోసారి అగ్రస్థానంలో ఉంది. గత ఏడాది కాలంలో హిందూజ కుటుంబ సంపద 37.196 బిలియన్ పౌండ్లకు చేరింది. హిందూజ కుటుంబం ఆటోమోటివ్, ఆయిల్ స్పెషాలిటీ కెమికల్స్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఐటీ, సైబర్ సెక్యూరిటీ, హెల్త్‌కేర్, ట్రేడింగ్, ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్, పవర్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలను 48 దేశాల్లో నిర్వహిస్తూ భారీగా ఆదాయం ఆర్జిస్తోంది.

### టాప్ టెన్‌లో ఎవరంటే?

2024 సండే టైమ్స్ రిచ్ లిస్ట్?లో టాప్ 10లో భారత్‌లో జన్మించిన డేవిడ్, సైమన్ రూబెన్ సోదరులు కూడా స్థానం సంపాదించారు. గత ఏడాది నాలుగో స్థానంలో ఉన్న వీరు, ఈ ఏడాది మూడో స్థానానికి ఎగబాకారు. వీరి సంపద సుమారు 24.977 బిలియన్ పౌండ్లుగా అంచనా వేశారు. ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ వర్క్స్ అధిపతి లక్ష్మీ ఎన్. మిత్తల్ ఈ జాబితాలో ఎనిమిదో స్థానంలో ఉన్నారు. గత ఏడాది ఆరో స్థానంలో ఉన్న మిత్తల్, ఈసారి ఎనిమిదో స్థానానికి పడిపోయారు. వేదాంత రిసోర్సెస్ అధిపతి అనిల్ అగర్వాల్ 7 బిలియన్ పౌండ్ల సంపదతో 23వ స్థానంలో ఉన్నారు.

2024 జాబితాలోని భారతీయ సంతతికి చెందిన బిలియనీర్‌లలో టెక్స్‌టైల్స్ వ్యవస్థాపకుడు ప్రకాశ్ లోహియా 6.23 బిలియన్లతో 30వ స్థానంలో ఉన్నారు. వంద మంది సంపన్న బ్రిటీషర్లలో సైమన్, బాబీ, రాబిన్ అరోరా సోదరులు 2.682 బిలియన్ పౌండ్ల సంపదతో 65వ స్థానంలో ఉన్నారు. ఫ్యాషన్ పారిశ్రామికవేత్త సుందర్ జెనోమల్ 2.214 బిలియన్ల సంపదతో 77వ స్థానంలో ఉన్నారు.